# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 28 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 21, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఈడీకి మహేశ్ బాబు లేఖ



హైదరాబాద్ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) ప్రముఖ టాలీవుడ్ నటుడు మహేశ్ బాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి లేఖ రాశారు. షూటింగ్ ఉన్నందున సోమవారం విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో పేర్కొన్నారు. విచారణ కోసం మరో తేదీ కేటాయించాలని ఈడీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాయిసూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసుల్లో కొన్ని రోజుల క్రితం మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం

..మిగతా 2లో



2

## శ్రీవారి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు



### కేసీఆర్ మనసంతా....

## అధికారం కోసమే పాకులాడుతోంది

సలహాలు సూచనలు ఇస్తారేమోనని ఎదురు చూశాను

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2

### ఒర్లుడు ఒట్టు పెట్టుడుని బంద్ చేయండి...

# ఇగొస్తున్న చూసుకోండి

**ఉచిత ప్రయాణంతో మహిళలు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేశారు**



పోలీసులూ రాజకీయం చేసి ఆగం కాకండి

కేసులకు భయపడకండి లీగల్ సెల్ చూసుకుంటుంది

కత్తి లేనిదే నన్ను కాంగ్రెస్‌తో యుద్ధం చేయమంటే ఎలా..!

మా పిల్లలకే సమాధానం చెప్పలేనోళ్లు

నన్ను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేస్తున్నారు

90 శాతం పూర్తయిన ప్రాజెక్టులను పక్కన పెట్టారు

హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు

వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

వరంగల్ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం అని కెసిఆర్ పేర్కొన్నారు. ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. ఏ ఒక్కటి అమలు చేయకుండా అన్ని రంగాలలో కాంగ్రెస్ విఫలమైంది. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు. అప్పు

..మిగతా 2లో

**మావోలతో చర్చలకు సిద్ధం కావాలని కేంద్రానికి లేఖ, యువకుల ప్రాణాలు తీయడం ఎంతవరకు సబబు**

**రాష్ట్రాన్ని పడగొట్టేందుకు నా కాళ్లు చేతుల్లో గులుగుల పెట్టడం లేదు**



### రష్యా, చైనా శరణు కోరుతున్న

## పాకిస్తాన్

పహల్గామ్ ఉగ్రవాద దాడిపై

భారత్ తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) పహల్గామ్ ఉగ్రవాద దాడిపై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకోవడం పాకిస్తాన్‌ని కలవరానికి గురిచేస్తోంది. మరోవైపు,

..మిగతా 2లో




### పాక్ పౌరులకు భారత్‌లో

## ముగిసిన డెడ్ లైన్

భారత్‌లో ఉంటే మూడేళ్ల జైలు

మూడు లక్షల ఫైన్

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. ఈ దాడికి ప్రతీకారంగా పాక్‌పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ- సీసీఎస్ ఇటీవల 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ప్రధానంగా భారత్‌లో ఉంటున్న పాక్ దేశస్థులు ఈనెల 27వ తేదీ లోపు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. సార్క్ వీసాలపై భారత్‌కు వచ్చిన వారికి ఈ గడువు విధించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ గడువు ముగియడంతో తదుపరి ఉత్తర్వులు జారీ

..మిగతా 2లో



### పహల్గామ్ బాధితులకు

## న్యాయం జరుగుతుంది

ఉగ్ర కారకులు ఎక్కడ ఉన్నా బయటకు లాగుతాం

ప్రధాని నరేంద్ర మోదీ హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్) పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్న వారందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రదాడి తనను ఎంతగానో కలచివేసిందని, ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి బాధితులకు భరోసా ఇచ్చారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ, ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని

..మిగతా 2లో

### అందరి కోసం

# అమరావతి నిర్మాణం

మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు రాష్ట్రానికి రానున్న ప్రధాని

ప్రధాని మోదీ అమరావతి పర్యటనపై చంద్రబాబు సమీక్ష



అమరావతి ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లపై తన నివాసంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్య మంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిం చారు. మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి రానున్నారు. దాదాపు లక్ష కోట్లకు పైగా వివిధ ప్రాజెక్టుల పనులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ఏపీ ప్రభుత్వ ప్రణాళికలు రూపొందించింది. వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అమరావతి పునః ప్రారంభ పనులకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని సభ కోసం ప్రభుత్వం మూడు వేదికలు సిద్ధం చేస్తోంది. లక్ష కోట్ల రూపాయలకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల పనుల ప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు. మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి రానున్న ప్రధాని మోదీ

..మిగతా 2లో



### కెనడాలో ఉగ్రవాదుల

## మారణహోమం

జన సమ్మర్దంపై ఇష్టారాజ్యంగా నడిపిన కారు

2

## దక్షిణాదికి మోడీ అన్యాయం చేయడు

దక్షిణాదిలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2





## బావిలో పడిన వ్యాన్

11 మంది మృతి

మధ్యప్రదేశ్ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) మధ్యప్రదేశ్‌లో విషాదం చోటు చేసుకుంది. మందసౌర్ జిల్లాలో ఆదివారం ఓ వ్యాన్ బావిలో పడి 11 మంది మరణించారు. ఈ సంఘటన కచారియా గ్రామంలో జరిగింది. ఎన్డీఆర్ఎఫ్, ఇతర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న డిప్యూటీ సీఎం జగదీష్ దేవ్డా మాట్లాడుతూ డ్రైవర్ వ్యాన్‌పై నియంత్రణ కోల్పోయాడని, రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడిపోయిందని, బావిలో విషవాయువు ఉందని చెప్పారు. వ్యాన్‌లో ఇద్దరు పిల్లలతో సహా 13 మంది ఉన్నట్లు చెప్పారు. నలుగురు బావి నుంచి ఈదుకుంటూ సురక్షితంగా బయటపడ్డారు, వీరిని ఆ తర్వాత ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాదానికి గురైన వారిని సాయం చేయడానికి బావిలోకి దిగిన వ్యక్తి మరణించారు. వాహనంలో

..మిగతా 2లో

### తెలంగాణ సిఎస్‌గా

# రామకృష్ణారావు

భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్) తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది. గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా

..మిగతా 2లో



### సీఎం రేవంత్‌తో మావోయిస్టుల

## శాంతి చర్చల కమిటీ పౌర సమాజం భేటీ

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి నక్సలిజాన్ని మా ప్రభుత్వం శాంతిభద్రతల అంశంగా పరిగణించదు: రేవంత్



2



## శ్రీవారి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు

**తిరుమల ఏప్రిల్ 27 (నిఘా న్యూస్)** వేసవి సెలువుల కారణంగా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్చారు. మే 1 నుంచి అమలులోకి వస్తుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. మే 1 నుంచి ఉదయం 6 గంటల నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వేసవి సెలవుల రద్దీ దృష్ట్యా ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే వీఐపీ దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా సిఫార్సు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. ప్రజాప్రతినిధులు, టీటీడీ బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని స్పష్టం చేసింది. మే 1 నుంచి జులై 15వ తేదీ వరకు అమలులో ఉంటుందని వివరించారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 82,811 మంది భక్తులు దర్శించుకోగా 34,913 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం పడుతుందని తెలిపారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.24 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## బావిలో పడిన వ్యాన్

మొదటి పేజీ తరువాయి...

13 మంది ప్రయాణికులు ఉన్నారని, వీరిలో 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు డీఐజీ మనోజ్ కుమార్ సింగ్ చెప్పారు. మొత్తం ఈ దుర్ఘటనలో 10 మంది మరణించగా, నలుగురు సురక్షితంగా బయటపడినట్లు చెప్పారు.

## పాక్ పౌరులకు భారత్‌లో ముగిసిన డెడ్ లైన్

మొదటి పేజీ తరువాయి...

చేసింది. గడువు ముగిసిన తర్వాత కూడా భారత్‌లోనే ఉన్న పాక్ వాసులకు గట్టి షాక్ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎవరైనా పాక్ వీసాలతో ఇంకా భారత్‌లో ఉంటే వారికి ఫైన్, జైలు శిక్ష విధించాలని నిర్ణయించింది. ఇక అనారోగ్య కారణాలతో మెడికల్ వీసా కలిగి ఉన్నవారికి మాత్రం మరో రెండు రోజుల సమయం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా గడువు దాటినా ఇక్కడే ఉంటే వారిపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రం సిద్ధమైంది. దీనికోసం ఇటీవల తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారిని అరెస్ట్ చేసే అవకాశం కల్పించారు. అనంతరం విచారణ చేపట్టి గరిష్ఠంగా మూడేళ్ల పాటు జైలు శిక్ష లేదా రూ.3 లక్షల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, పర్యాటక, విద్యార్థి సహా 12 విభాగాల్లో వీసాలు పొంది భారత్‌కు వచ్చి ఉన్నవారు ఆదివారం నాటికి పాకిస్తాన్ తిరిగి వెళ్లిపోవాలని కేంద్రం ఇటీవలె స్పష్టం చేసింది. ఏప్రిల్ 4వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్- 2025 ప్రకారం గడువు ముగిసిన తర్వాత కూడా భారత్‌లోనే ఉండటం. వీసా నిబంధనలు ఉల్లంఘించడం, నిషేధిత ప్రాంతాలను సందర్శించడం వంటి సందర్భాల్లో మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 లక్షల వరకు జరిమానా విధించే అధికారం ఉంటుంది. కేంద్రం ఇచ్చిన ఆదేశాలతో ఇప్పటికే చాలా మంది పాక్ దేశస్థులు తమ దేశానికి వెళ్లిపోయారు. కానీ కొందరు ఇంకా భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న పాక్ దేశస్థులను గుర్తించి వెంటనే వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఇటీవలే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి చెప్పారు. దీంతో ఆయా రాష్ట్రాలు తమ రాష్ట్రంలో ఉన్న పాక్ పౌరులను గుర్తించి తమ దేశానికి వెళ్లిపోవాలని సూచించాయి. ఈ క్రమంలోనే అనేక మంది పాక్ వాసులు అట్టారీ-వాఘా సరిహద్దు గుండా వారి దేశానికి వెళ్లిపోయారు. గత 3 రోజుల్లో అట్టారీ-వాఘా సరిహద్దు ద్వారా 509 మంది దేశం దాటినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు పాకిస్తాన్‌లో ఉన్న 745 మంది భారతీయులు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు.

## పహల్గామ్ బాధితులకు న్యాయం జరుగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. ఉగ్రవాదంపై పోరాటం, దేశ ప్రజల ఐక్యత, 140కోట్ల మంది ప్రజల సంఘీభావం దేశానికి అతిపెద్ద బలమన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## సీఎం రేవంత్‌తో మావోయిస్టుల శాంతి చర్చల కమిటీ పౌర సమాజం భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్)** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు. నక్సల్స్‌తో చర్చలు జరిపిన అనుభవం జానారెడ్డికి ఉందన్నారు. ఈ అంశంపై జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని, మంత్రులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# ఒర్లుడు ఒట్టు పెట్టుడుని బంద్ చేయండి ఇగొస్తున్న చూసుకోండి

మొదటి పేజీ తరువాయి...




పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోందని భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇకపై బయటకు వస్తా, ప్రజల తరఫున పోరాడతా**

పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు. 80-90శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పక్కన పెట్టారు. పేద మహిళల కోసం తీసుకువచ్చిన కేసీఆర్ కిట్ పథకం కూడా బంద్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదు. ఇప్పటి నుంచి బయటకి వస్తా అందరి తరఫున పోరాడతా. మాట్లాడితే భారాసపై నిందలు వేస్తున్నారు. భూములు అమ్మొచ్చు అభివృద్ధి చేయొచ్చు కానీ, ఏది అమ్మాలో విచక్షణ ఉండాలి. ఎక్కడైనా యూనివర్సిటీ భూములు అమ్ముతారా అని కేసీఆర్ ప్రశ్నించారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీని కొనసాగించా**

"ఎవరు తెచ్చినా.. బాగున్న పథకాన్ని కొనసాగించాలని నేను ఆనాడే చెప్పాను. వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నేను రద్దు చేయలేదు. పేరు మార్చకుండా ఆ పథకాన్ని కొనసాగించాను. ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులకు చెబుతున్నా.. డైరీల్లో రాసుకోండి.. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. భారాస ప్రభుత్వాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా..భారాస ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. కార్యకర్తలకు భారాస లీగల్‌సెల్ అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైంది. 20-30శాతం కమీషన్లు తీసుకుంటూ సంచులు మోస్తోంది. అసెంబ్లీకి రావాలని నాకు సవాల్ విసురుతున్నారు. పిల్లలు అడిగితేనే చెప్పే దిక్కులేదు నేను కావాలా? కమీషన్ల గురించి అసెంబ్లీలో హరీశ్‌రావు ప్రశ్నిస్తే భుజాలు తడుముకుంటున్నారు.

**ఆపరేషన్ కగార్ ఆపేయాలి**

భాజపా వైఖరి అంతా భభ్రమానం..భజగోవిందం. శుష్క ప్రియాలు.. శూన్య హస్తాలు. ఆపరేషన్ కగార్ అనే పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులు, యువతను ఊచకోత కోస్తున్నారు. చర్చలకు పిలవాలని నక్సలైట్లు కోరుతున్నారు. వాళ్ల విజ్ఞప్తి మేరకు నక్సలైట్లను చర్చలకు పిలవాలి. బలగాలు ఉన్నాయని అందర్నీ చంపుతూ వెళ్తే ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయండి. ఆపరేషన్ కగార్ ఆపాలని తీర్మానం చేసి దిల్లీకి పంపుదాం" అని కేసీఆర్ అన్నారు.

## దక్షిణాదికి మోడీ అన్యాయం చేయడు

**దక్షిణాదిలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్)** దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం అని, ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం అని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తామన్నారు. దక్షిణ భారతదేశానికి ప్రధాని మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదన్నారు. ప్రధాని మోడీ పేద కుటుంబం నుంచి వచ్చారని పేద ప్రజల గుండె చప్పుడు ఆయనకు తెలుస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన్ కీ బాత్ పూర్తయిన అనంతరం మేధావుల సదస్సు ప్రారభమైంది. ఈ సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. మేధావుల సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రూప శిల్పిగా ఉన్నా సంతోషం లేదని డా.బీఆర్ అంబేద్కర్ అన్నారు. దేశం కులం, మతం పేరిట విడిపోవాలని అంబేద్కర్ కోరుకోలేదు. ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ప్రయత్నించారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అయినపుడు పార్లమెంటు గడపకు శిరసు వంచి నమస్కరించారు. అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోంది. ముంబైలో అతిపెద్ద విగ్రహం బీజేపీ నిర్మించబోతోంది. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం పెట్టారు మోడీ. బ్రతికున్న వాళ్ళందరికీ భారతరత్న ఇచ్చింది కాంగ్రెస్. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు.

## కేసీఆర్ మనసంతా.... అధికారం కోసమే పాకులాడుతోంది

**హైదరాబాద్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్)** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు.మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ తీరును తప్పుబట్టారు.గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు బిఆర్ఎస్ కు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు.కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది.ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు.బిఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైందని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## ఈడీకి మహేశ్ బాబు లేఖ

మొదటి పేజీ తరువాయి...



తెలిసిందే. మహేశ్ బాబు ఆ రెండు సంస్థలకు ప్రచార కర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఇన్ఫ్లుయెన్స్ చేశారనే అభి యోగంపై ఈడీ నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 28న హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి రావాలని ఆదేశించింది. పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన పాస్ బుక్స్ తీసుకురావాలని సూచించింది. పెట్టుబడిదారులను సాయిసూర్య డెవలపర్స్ మోసం చేసిన అభియోగాలున్నాయి. దాదాపు రూ. 100 కోట్ల అక్రమ లావాదేవీలను ఈడీ గుర్తించింది. రూ. 74.5 లక్షల నగదు సీజ్ చేసింది. మహేశ్ బాబుకు చెక్కుల రూపంలో రూ. 3.4 కోట్లు, నగదు రూపంలో 2.5 కోట్ల చెల్లింపులు చేసినట్లు ఆధారాలు సేకరించింది. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో సాయితులసి ఎన్‌క్లేవ్, షణ్ముక నివాస్ పేరుతో సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ వెంచర్లను ఏర్పాటు చేశాయి. ప్రధానంగా సాయిసూర్య డెవలపర్స్ ఒక్కో ప్లాట్‌కు రూ. 3.25 కోట్ల చొప్పున కస్టమర్లతో అగ్రిమెంట్లు చేసుకుంది. అడ్వాన్స్‌గా రూ. 1.45 కోట్లు వసూలు చేసింది. ఒకరికి విక్రయించిన ప్లాట్‌ను పలువురి పేర్లపై రిజిస్టర్ చేసి వందల కోట్ల మేర ఇన్వెస్టర్లను మోసం చేసింది. ఇలా సంపాదించిన డబ్బును ఇతర సంస్థలకు మళ్లించింది. సాయితులసి ఎన్ క్లేవ్, షణ్ముక నివాస్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో బాధితులు గత నవంబర్‌లో సైబరాబాద్ ఈవోడబ్ల్యూకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసులు మొత్తం 11 కేసులు రిజిస్టర్ చేశారు. ఈ క్రమంలోనే మహేశ్ బాబుకు రూ. 5.9 కోట్లు సాయిసూర్య డెవలపర్స్ నుంచి చెల్లింపులు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాబడుతోంది. ఇందులో భాగంగానే మహేశ్ బాబుకు నోటీసులు జారీ చేసింది. ఇక, మరో తేదీ కేటాయించాలన్న మహేశ్ బాబు లేఖపై ఈడీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## రష్యా, చైనా శరణు కోరుతున్న పాకిస్తాన్

మొదటి పేజీ తరువాయి...

భారత్ సైనిక చర్యకు దిగవచ్చనే భయం ఆ దేశంలో ఉంది. బయటకు ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ పాక్ ఆర్థిక పరిస్థితి, అంతర్గత సమస్యలు, ఆర్మీలో గ్రూపులు అన్ని కూడా ఆ దేశానికి ప్రతికూలంగానే ఉన్నాయి. మంగళవారం జరిగిన పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టులు చనిపోయారు. పాకిస్తాన్‌కు చెందిన నిషేధిత గ్రూప్ లష్కరే తోయిబా ప్రతినిధి అయిన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత వహించింది. అయితే, పాకిస్తాన్ ఘర్షణను తగ్గించేందుకు రష్యా, చైనా సాయం కోరుతున్నట్లు తెలుస్తోంది. పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ రష్యా మీడియా ఆర్ఐఏ నోవోస్టికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనాలు ఈ సమయంలో సానుకూల పాత్ర పోషించగలవని ఆయన చెప్పారు. భారత్ దేశం, మోడీ అబద్ధం చెబుతున్నారా, లేదా నిజం చెబుతున్నారా అని నిర్ధారించడానికి వారు అంతర్జాతీయ దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. అంతకు ముందు పాకిస్తాన్ ప్రధాని కూడా అంతర్జాతీయ దర్యాప్తుకు పిలుపునిచ్చారు. భారతదేశంలో కాశ్మీర్‌లో జరిగిన ఈ సంఘటనకు దోషిని మనం గుర్తించాలి. ఖాళీ ప్రకటనలకు ఎటువంటి ప్రభావం ఉండదు, పాకిస్తాన్ ప్రమేయం ఉందా అనేదానిపై ఆధారాలు ఉండాలి. ఇవి కేవలం ఆధారం లేని ప్రకటనలు" అని అన్నారు. దీనికి ముందు, పహల్గామ్ దాడిని స్వాతంత్ర్య యోధులు చేశారని పాక్ ఉపప్రధాని ఇషాక్ దార్ అన్నారు.

## అందరి కోసం అమరావతి నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...

హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి చేరుకోనున్నారు. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్ సందర్శించనున్న ఆయన, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటల 10 నిమిషాలకు హెలికాప్టర్‌లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రధాని, 5 గంటల 20 నిమిషాలకు దిల్లీ బయల్దేరనున్నారు. అన్ని ప్రాంతాలవారు భాగస్వామ్యం: పండుగ వాతావరణంలో అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం జరగాలని మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మన అమరావతి - మన రాజధాని ప్రతి ఒక్కరి నినాదం కావాలని స్పష్టం చేశారు. అమరావతి అందరి రాజధాని అని సీఎం చెప్పారు. అమరావతి పునఃప్రారంభ వేడుకలో అన్ని ప్రాంతాలవారు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాయలసీమలో వివిధ పారిశ్రామిక కారిడార్లు, పోర్టుల నిర్మాణంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామన్న సీఎం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని చంద్రబాబు తెలిపారు. సోమవారం టెలీకాన్ఫరెన్సు ద్వారా కూటమి పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం పలకనున్నారు. అమరావతి పునఃప్రారంభ వేడుకలో కూటమి శ్రేణులంతా భాగస్వాములు కావాలని పిలుపు నివ్వనున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు వేడుకకు తరలి రానున్నందున రవాణా, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని చంద్రబాబు ఆదేశించారు. ఎండ వేడి దృష్ట్యా మజ్జిగ, మంచిద నీళ్లు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు.

**విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు**

దాదాపు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు వచ్చేందుకు విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తు తరాల రాజధాని నిర్మాణం నేటి విద్యార్థుల కోసమేనని చంద్రబాబు అన్నారు. వేడుకలో విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేస్తూ వారి కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

**అమరావతి పనుల ప్రారంభానికి ఆహ్వానం**

ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీతో సమావేశమై, రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు. అమరావతి పునఃప్రారంభం-2025తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించి, రాజధానిని భవిష్యత్తు అవసరాలు తీర్చే నగరంగా ఎలా తీర్చిదిద్దనున్నారో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే అక్షయపాత్రలా అమరావతిని తయారు చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని సీఎం చెప్పారు. 2015 అక్టోబరులో ప్రధానమంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్న రాజధాని అమరావతి నిర్మాణం, తదనంతరం చోటు చేసుకున్న పరిణామాల కారణంగా ఎలా నిలిచిపోయిందీ ప్రధానికి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతతో ఎలా పునఃప్రారంభించబోతున్నారో తెలిపారు. పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతౌల్యం పాటిస్తూ రూపొందించిన మాస్టర్‌ప్లాన్ గురించి పీఎం మోదీకి చంద్రబాబు వివరించారు.

## తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు


మొదటి పేజీ తరువాయి...

శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించింది. ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్‌ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ సీఈవోగా నిఖిల, ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పి కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది. జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రరెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్‌ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కెనడాలో ఉగ్రవాదుల మారణహోమం

**జన సమ్మర్థంపై ఇష్టారాజ్యంగా నడిపిన కారు**

**కెనడా, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్)** ప్రపంచం మొత్తాన్నీ ఉలిక్కిపడేలా చేసిన ఉదంతం. పహల్గామ్ ఉగ్రదాడి. 26 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల ఘాతుకానికి అమెరికా మొదలుకుని ఆఫ్ఘనిస్తాన్ దాకా దాదాపుగా అన్ని దేశాలు స్పందించాయి. భారత్‌కు అండగా నిలిచాయి. ఉగ్రవాద నిర్మూలనకు సహకరిస్తామని వెల్లడించాయి. అదే సమయంలో కెనడాలో భారీ దాడికి పాల్పడ్డారు ఉగ్రవాదులు. మారణహోమం సృష్టించారు. ఈ దాడి కోసం కారును ఉపయోగించారు. జనసమ్మర్థంపై ఇష్టారాజ్యంగా కారును నడిపారు. కారుతో తొక్కించి చంపేశారు. ఈ ఘటనలో పలువురు దుర్మరణం పాలయ్యారు. ఎంతమంది మరణించారనేది ఇంకా తెలియరావట్లేదు. ఈ ఘటన మరోమారు ప్రపంచ దేశాలను నిర్ఘాంతపోయేలా చేసింది. కెనడా కాలమానం ప్రకారం శనివారం రాత్రి 8 గంటల సమయంలో 41వ అవెన్యూ ఫ్రేజర్ వద్ద ఈ ఘోర కలి చోటు చేసుకుంది. వాంకోవర్‌లో ఓ కార్నివాల్ కొనసాగుతున్న సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి కారుతో దూసుకొచ్చాడు. ఇష్టారీతిన కారును నడిపించాడు. కార్నివాల్‌లో పాల్గొన్న వారిపై కారును ఉరికించాడు. ఈ ఘటనలో పలువురు మరణించారు. ఎంతమంది ఈ ఘోరానికి బలి అయ్యారనేది ఇంకా స్పష్టంగా తెలియ రావట్లేదు. పలువురు మృతిచెందినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. వాంకోవర్ మేయర్ కెన్ సిమ్ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. కెనడా ఫ్రేజర్ టౌన్ పరిసరాల్లో సూర్యాస్తమయానంతరం లాపు లాపు పేరుతో ప్రత్యేక వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఫిలిప్పీన్స్ కమ్యూనిటీ మెంబర్స్ ఇందులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు ఉత్సాహంగా లాపులాపు వేడుకలను తిలకిస్తున్న సమయంలో గుమిగూడిన సమయంలో ఇష్టా



రాజ్యంగా కారు నడిపిన డ్రైవర్. ఓ వ్యక్తి తన కారును జనంపైకి ఇష్టానుసారంగా కారును నడపించాడు. ఈ ఘటనలో పలువురు దుర్మరణం పాలయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌ను అక్కడి పోలీసులు నిమిషాల వ్యవధిలో గుర్తించారు. ఆరా తీశారు. అతన్ని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు ముగిసే కొద్దీ తాము మరిన్ని వివరాలను అందిస్తామని చెప్పారు. ఇది కారు దాడినా లేక ప్రమాదమా అనేది పోలీసులు ఇప్పటివరకు నిర్ధారించలేదు. ఉద్దేశ పూరకంగానే కారును జనంపైకి నడిపించి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమౌతోన్నాయి. ఈ ఘటన తరువాత పలు ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఇది ఉగ్రవాదుల పనేనని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.



మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ బొంది వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు. తెలంగాణ ఆట పాటలతో రేకెత్తిస్తూ కొత్త ఉత్సాహంతో బి ఆర్ ఎస్ కార్యకర్తలు వరంగల్ లో ఏర్పాటు చేసిన మహాసభకు వెళ్లడం జరిగింది. ముందుగా పడలపల్లిలోని గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, ఇందులో పడాలపల్లి బిఆర్ఎస్ నేతలు, యువకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

*–తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

## అంబర్ పేట నుండి ఎల్కతుర్తికి కదిలిన గులాబీ దండు



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వరంగల్ ఎల్కతుర్తి పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బస్సులో సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం శాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని అలీ కేఫ్ చౌరస్తాలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు రామారావు యాదవ్, కారంగుల లింగారావు, నాగనూరి రమేష్, ఎండి నహీం, దేవేందర్, దయాకర్, సురేష్ గౌడ్, నగేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్ లతో దాదాపు 200 మంది కార్యకర్తలు బస్సులు, కార్లలో వరంగల్ కు తరలి వెళ్లారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వరంగల్ ఎల్కతుర్తి పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ర్యాలీగా బస్సులో సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, మణికంఠలు ముఖ్య అతిథిలుగా పాల్గొని గంగానగర్ వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన పార్టీ కార్యకర్తలు



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వరంగల్ ఎల్కతుర్తి పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో కార్యకర్తలు భారీ ర్యాలీగా బస్సులు, కార్లలో సభకు తరలి వెళ్లారు. ముందుగా సిద్ధార్థ ముదిరాజ్ తన ఇంటిపై పార్టీ జెండాను ఎగరవేసి భారీ ర్యాలీగా కార్యకర్తలతో కలిసి సభాస్థలికి సభాస్థలికి చేరుకున్నారు.

## ఇస్లాంపూర్ లో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వరంగల్ లో జరుగుతున్న మహాసభకు బిఆర్ఎస్ నాయకులు జంగం రమేష్, గ్రామ అధ్యక్షులు కుమ్మరి నరసింహులు ఆధ్వర్యంలో భారీగా తరలిన కార్యకర్తలు. ఎంతో ఉత్సాహంతో మహాసభకు కేసీఆర్ హాజరవుతున్నారని ఆసక్తితో కార్యకర్తలు బయలుదేరడం జరిగింది, ఇందులో గ్రామ నాయకులు లక్ష్మణ్, నరేష్ గౌడ్, సామల అశోక్, తోట శ్రీశైలం, బోయిని రమేష్, బెస్త బిక్షపతి, మహేష్, విజయ్, కార్యకర్తలు, ప్రజలు, భారీగా తరలి వెళ్లారు.

## పహల్గామ్ మృతులకు ఘన నివాళులు



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం పహల్గాం ఉగ్రదాడుల్లో మరణించిన అమరవీరులకు స్మరణర్థం యాదగిరిగుట్ట పాదాల నుండి అమరవీరుల స్తూపం వరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# జమ్మూ ఉగ్ర దాడి దేశ ప్రజలను కలిచి వేసింది

### జవహర్ నగర్ ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్




**జవహర్ నగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** హిందు ముస్లిం తగాదగా చిత్రించే కుట్రలో బాగమే జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం, బైసారన్ లో జరిగిన ఉగ్రవాదులు జరిపిన దాడి అని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.డి.పాషామియా స్పష్టం చేశారు. చెన్నాపురం, దేవేందర్ నగర్, కాప్రా, మేడ్చల్ లో ఆదివారం జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడికి గురై మరణించిన వారి స్మృతిలో బాగంగా ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం టి.కాలేషా అధ్యక్షతన జరిగింది. దేశ ప్రజలను కలిచివేసే ఇలాంటి చర్యలను మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిన ఘటనగా చూడాలని మహ్మద్ పాషామియా విజ్ఞప్తి చేశారు. ఉన్మాద భరితమైన ఈపైశాచిక దాడిలో 28 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపి, మరో ఇరవై మంది తీవ్రంగా గాయపడడానికి కారణమైన లష్కరే ఏ తోయిబా అనుబంధం అయిన రెసిస్టేన్స్ ఫ్రంట్ తీవ్రవాద సంస్థ జరిపిన అమానుష, దుర్మార్గమైన కాల్పులను మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో తమ నివాస ప్రాంతాల నుండి బలవంతంగా వెళ్ళగొట్టెందుకు గత పదిహేను నెలలుగా కేంద్ర మిలటరీ బలగాలు ఆదివాసి ప్రజలపై చేపడుతున్న అమానీయమైన హత్యకాండను కూడ ముస్లిం కమిటీ ఖండిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి జీవించే హక్కును కల్పించిందని, దానిని కాలరాచే హక్కు ఎవరికి లేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉగ్ర కాల్పులను సహితం లెక్కచేయకుండా పర్యాటకులను కాపాడే క్రమంలో అదాల్ హుసేన్ తన ప్రాణాలనే బలిచేశాడని, ఇదే మనిషిని మనిషిగా గుర్తించే మానవత్వం అని పేర్కొన్నారు. ఇలాంటి మానవత్వ స్పృహతోనే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరు ఉగ్ర భూతానికి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏ మతం వారైన మతాన్ని అడ్డుపెట్టుకుని ఉన్మాద, చర్యలకు పాల్పడితే అది ఉగ్రవాద ప్రేరేపిత, దేశ ప్రజల విచ్ఛిన్నతకు, అశాంతికి పాల్పడే సంస్థగా చూడాలని, అలాంటి సంస్థలను బలంగా తిరస్కరించాలని కోరారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు చెందిన నేతలు సిపిఎం నగేష్, శివన్నారాయణ, వెంకటాద్రి, ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్, భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, చైతన్య మహిళాసంఘం అల్లూరి సావిత్రి, కవి, రచయిత ఎస్.కె.మీరా, రిపోర్ట్ కొన్నె వేణు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, బహుజన రక్షణ సమితి జావేద్, టివిఐవి మబ్బుబాలు, కమిటీ సభ్యులు సైయద్, వహీద్, అనీఫ్, జమాల్, ముర్తుజా, అజ్మాతుల్, మహ్మద్ శోహెల్, షేక్ షరీఫ్, యూసూఫ్, పుత్లీబీ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. కర పత్రాల ఆవిష్కరణ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ జమ్మూ ఉగ్ర దాడిని నిరసిస్తూ ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమం అనంతరం తెలంగాణలో జరిగే 72 వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలనే కరపత్రాలను చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సావిత్రి ప్రసంగిస్తూ స్త్రీల వ్యక్తిత్వాన్ని, వారి ఆత్మభిమానాన్ని దెబ్బతీసే స్త్రీల అందాల పోటీలను బలంగా తిరస్కరించాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేఖ వేధిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## పహల్గామ్ మృతులకు సియస్ఐ చర్చి నివాళులు




**వరంగల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** హనుమకొండ సియస్ఐ చర్చిలో ఆదివారం ప్రార్ధనల తర్వాత ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో పహల్గమ్ ఉగ్రవాద దాడిలో చనిపోయిన వారందరికీ చర్చి సభ్యులు ఆశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘ పాస్టర్ రెవ. ఆర్.సుప్రియ దర్శిని సర్వేశ్ మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో మతాలు, సంస్కృతులు, భాషలు మాట్లాడేవారు కలిసి మెలసి జీవించాలని, భిన్నత్వంలో ఏకత్వం మన ఐక్యతకు మూలమని అన్నారు. పహల్గమ్ లో ఉగ్రవాద దాడిని హేయమైన చర్యగా ఖండిస్తూ, సమస్యలు శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. చర్చి కార్యదర్శి డా.యం సామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హింస ఏ రూపంలో ఉన్నా, ఏ మతంలో ఉన్నా ఖండించాల్సిందేనని అన్ని మతాలు పరస్పర గౌరవం కలిగి ఉండాలని నిన్ను వలే నీ పొరుగువాని ప్రేమించుమనే క్రీస్తు సూక్తిని అనుసరిస్తూ వసుధైక కుటుంబంలా ప్రజలు బ్రతకాలని అన్నారు, ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు అందరూ పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి తమ నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో డీకన్.యం. ఏసురత్నం, జి.రిబ్కా జాన్, యం.ఉష మార్తా, యన్. దేవిడ్సన్, కే.సుమిత్ర పాల్, కే.రిబ్కా సంజీవ రావు, వి.దేవస్మరన్, టి.విజిత ప్రియా ఐ.కరుణాకర్ కే.సుహాసిని వరుణ్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తరలిన గుండ్రెడ్డిపల్లి నేతలు



**తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లిలో ఆదివారం వరంగల్లులో జరగబోవు మహాసభకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మన్నె కృష్ణల ఆధ్వర్యంలో జరగబోవు మహాసభకు కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లడం జరిగింది, రాబోవు స్థానిక సమరంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఏ విధమైన ప్రసంగ పర్వాన్ని మొదలు పెడతారో అని ఆసక్తికరంగా గ్రామాల్లోని ఉత్సాహపరులు వెళ్లడం జరిగింది, ఇందులో సీనియర్ నాయకులు ఆంజనేయులు, ప్రశాంత్, గుజ్జరి స్వామి, పవన్, శేఖర్, రాజు గౌడ్, సాయిబాబా, డప్పు రాజు, గ్రామ యువకులు తరలి వెళ్లడం జరిగింది.



గత ఒకటిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఎక్కడ వినే అవకాశం లేక చాలామంది ఉత్సాహపరులు ఎదురుచూస్తుండగా వారి ఆశను రేకెత్తిస్తూ ఆదివారం వరంగల్లో జరగబోవు మహాసభకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు శంఖారావం పూరించారు, ఆయన నాయకత్వంలో జరగబోవు మహాసభకు భారీగా తరలిన ప్రజలు. ముఖ్యంగా తూప్రాన్ మండలంలోని వెంకటయపల్లి బిఆర్ఎస్ నాయకులైన లంబ రమేష్, గ్రామ అధ్యక్షులు మల్లారెడ్డి, నరసింహా వీరి ఆధ్వర్యంలో భారీగా తరలిన కార్యకర్తలు, గ్రామస్తులు ముందుగా బిఆర్ఎస్ పార్టీ జెండాను గ్రామంలో ఆవిష్కరించి వరంగల్ మహాసభకు బయలుదేరినారు, ఇందులో కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి, గౌడ శ్రీనివాస్, ఎన్.మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, పెంట గౌడ్, జి.ప్రవీణ్, ఎన్.రమేష్ తదితరులు యువకులు ఉన్నారు.

*–తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

## డోర్నకల్ లో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

### పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్

**డోర్నకల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యం కోసం 25 సంవత్సరాల క్రితం ఆరుద్రవించిన టిఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంగా జెండా ఆవిష్కరించిన పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కత్తెర సాల విద్యాసాగర్, ఆదివారం డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో బాణ సంచికాలు కాల్చి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27 తారీకు కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని ఆవిష్కరించి ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా ఆమరణ నిరాహార దీక్షతో రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది కేసీఆర్ రైతు సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు బంధు రైతు బీమా రైతు రుణమాఫీ 24 గంటల ఉచిత విద్యుత్ ఆడబిడ్డలకు మేనమామగా కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్ ఎన్నో కార్యక్రమాలు అందించిన బిఆర్ఎస్ కెసిఆర్ ను మరవకూడదని విద్యాసాగర్ అన్నారు.



ఈ ఆవిర్భావ జెండా ఆవిష్కరణలో మాజీ ఎంపీపీ డి ఎస్ బాలు నాయక్. సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి మాజీ చైర్మన్ రాయల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ లు పోటు జనార్ధన్, కొత్త రాధిక వీరన్న, మౌనిక యశోద జైన్, శరత్ మన్యు, గౌస్. తెల్ల బండ తండా మాజీ సర్పంచ్ గుగులోత్ శ్రీను, పుణ్య బోర్ర శ్రీను, మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, రాము కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెవిలియన్ గ్రౌండ్ లో నడక సాధకులకు వైద్య శిబిరం

**ఖమ్మం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లోని వెల్నెస్ సెంటర్ వారు పెవిలియన్ గ్రౌండ్ నందు నడక సాదకులకు బాడీ ఫిట్ నెస్, కొలెస్ట్రాల్, పరిశీలించి తీసుకోవలసిన ఆహార నియమాలు తెలిపారు. అదేవిధంగా ఖమ్మం లోని శ్రీ రక్ష హాస్పిటల్ యాజమాన్యం నుండి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర రావు శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది నడక సాదకులకు బిపి,షుగర్ లెవెల్స్ తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్, శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ సరైన జీవన శైలితోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, బైట ఫుడ్ తినరాదని,అలాగే పరిశుభ్రమైన నీటిని త్రాగాలని నడక సాదకులకు, పౌర సమాజానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం,ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు. ట్రెజరర్ విజయ కుమార్, నడక సాదకులు కార్మిక సంఘం నాయకులు మంద



వెంకటేశ్వర్లు సురేష్, వెంకటేశ్వర్లు, వెంకట్ బాబు, సోమయ్య రమా శేఖర్,మంగా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా కిష్టాపూర్ లో భారీ ర్యాలీ



**మేడ్చల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డ్ పరిధిలోని కిష్టాపూర్ లో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో ముష్కరుల ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి దేశ పౌరులందరూ నివాళులు అర్పిస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. పహల్గాం దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద సంస్థలను ప్రభుత్వం గుర్తించి అంతమొందించాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలందరం ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దారుణమైన నేరాలకు పాల్పడుతున్న ముష్కరులు దేశానికి శత్రువులన్నారు. ఈ దుఃఖ సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కాశ్మీర్ ప్రజలకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కాలనీ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



**మొవ్వ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన మొవ్వలో శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 2001,2002 సంవత్సరంలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు వారిని ఎంతో క్రమశిక్షణతో తీర్చి దిద్దిన ఉపాద్యాయులను బొకేలు, దుశ్శాలువాలతో సన్మాన సత్కారాలు చేసి ఉపాద్యాయులకు నమస్కారాలు చేసి వారి నుండి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీదేవి, గొరిపర్తి వెంకటశేషగిరి (ఉయ్యూరు. ఎంపిడిఓ), పూర్వ ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బరాజు, మోహన్ దాస్, కె ఆర్ కె శర్మ, టి.మారుతీ రావు, ప్రవీణ్, గండు కృష్ణ ప్రసాద్, సిహెచ్ శివశంకర్, జె.గణపతి శాస్త్రి, ఎ.రాణి, పి.లక్ష్మి, తేరేజమ్మ, సుబ్రహ్మణ్యం, ఎం.వంశీ, అనిత, డి.ప్రభాకరరావు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంశీకృష్ణ, సాంబశివరావు, అనిల్, రమేష్, నవీన్, యాసీన్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఛలో వరంగల్ 25వ భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు గోల్నాక డివిజన్ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లిన కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్.
*-అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

## ఈ పీడీసీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా శ్రీదేవి రాజేశ్వరి



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాకినాడ పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ "శ్రీ చారిటబుల్ ట్రస్ట్" అధ్యక్షురాలు వి. శ్రీదేవి రాజేశ్వరి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజేశ్వరి గత కొన్నేళ్లుగా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆమెకు ప్రత్యేకమైన శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న ఈపీడీసీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడు ఆమె పేరును జాతీయ ఉపాధ్యక్ష పదవికి సిఫారసు చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కిష్టాపూర్ నేతలు



**మేడ్చల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ నుండి బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు వార్డులో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రజతోత్సవ సుభతో ప్రతి కార్యకర్తకు, నూతన ఉత్తేజం కలుగుతుందని అన్నారు. ఒకనాటి ఉద్యమ రోజులను గుర్తుకు చేసుకునే విధంగా రాష్ట్ర నలుమూలల నుండి సభకు లక్షలాదిగా తరలివస్తున్నారని అన్నారు. మళ్లీ తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, నాయకులు వెంకటేష్, నరేష్, సురేష్,నాగరాజు, పవన్, కుమార్, శ్యామ్, మహేష్, సూరిబాబు, భుజంగరావు, తదితరులు పాల్గొన్నారు.

## శివశంకర మహాంకాళి ఆలయంలో అన్నదానం



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ శివశంకర మహాంకాళి దేవాలయంలో చైత్ర మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహాంకాళి దేవి ప్రత్యేక అలంకరణ, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,విజయ్,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,శ్రీనివాస్ గౌడ్, మందుముల అంజిరెడ్డి,గుజ్జుల నరసింహ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతోష్,సాయి,శివ,ఉపేందర్, గౌడ్, శ్రీకాంత్ చారి, పాపయ్య గౌడ్, మల్లేశ్,రవి,జంగయ్య, తురాయి దాస్, మహేందర్, పుదురి క్రిష్టా రెడ్డి, కృష్ణ,నరసింహ చారి,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావు, జగన్, సదానంద్ గౌడ్, రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి, పసుపు నెటి రమేష్, ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం, గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ సభకు బయలుదేరిన నేతలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వరంగల్ లోని ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ మహా బహిరంగ సభకు మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ అద్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు పార్టీ జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎన్.రాము యాదవ్ రమేష్ ముదిరాజ్ యువజన అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ రాజేష్ యాదవ్ మైసిరెడ్డి లక్ష్మీ రాజ్ సోమ శ్రీనివాస్ గుప్తా అరుణ్ ముదిరాజ్ సురేష్ ముదిరాజ్ చిరంజీవి రాజు ఎల్ రాజు అశోక్ కుమార్ భగవాన్ దాస్ సోమ సందీప్ గుప్తా రిషి ప్రవీణ్ సన్నీ రామకృష్ణ సింహాద్రి కార్తీక్ రమేష్ మోహన్ రేనాల్డ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# కూటమి రాకతో మారనున్న మత్స్యకారుల దశ

- ఎన్నికల హామీ మేరకు వేట నిషేధ సమయంలో 20 వేల సాయం
- 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి




**పలమనేరు, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం రాకతో మత్స్య కారుల దశ మారాతున్నదని వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగిందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు లోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని 10వేల నుంచి 20వేలకు పెంచడం జరిగిందన్నారు. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరనుందని తెలియజేశారు. మత్స్యకార కుటుంబాలు టీడీపీకి అండగా నిలబడ్డాయని వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయంగా వారి అభివృద్ధికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు చేస్తే ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని వివరించారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ. 788 కోట్లు ఖర్చు పెట్టడమే గాక వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చిన తమ ప్రభుత్వనీకే దక్కుతుందన్నారు. ఇక వారి సంక్షేమం కోసం రాష్ట్రంలోని 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించడం, మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ. 10 లక్షలు ఎక్స్గ్రేషియో, వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్పై రూ. 9 సబ్సిడీగా ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలుండగా చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉండడం 32 శాతం మత్స్య సంపద ఇక్కడి నుంచే ఎగుమతులు జరుగుతొందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. మత్స్య కారుల సేవలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని చెప్పు కొచ్చారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు సంస్థలో పని చేస్తున్న సభ్యుల కుటుంబీకులకు వేసవితాపాన్ని రక్షణ పొందే విధంగా కూలర్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్పింగ్ హాండ్స్ సభ్యుల కుటుంబీకులకు కూలర్లను అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాలుగా శ్రీకాళహస్తి పట్టణంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, నేడు వారి సంస్థలో పనిచేస్తున్న కుటుంబ సభ్యులు వేసవి తాపాన్ని తట్టుకోవడానికి కూలర్లను వితరణ చేయడం హర్షించదగ్గ విషయం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, చిరంజీవి, సురేష్ బాబు, హెల్పింగ్ హాండ్స్ అన్సర్,గరికపాటి రమేష్, కోళ్ల హరి, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే సాక్షిగా.. సమస్యల పరిష్కారానికి ప్రతిన బూనుదాం



### పార్టీ శ్రేణులకు సిపిఐ నేతల పిలుపు

**మధిర, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా పేదలు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతిన బూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం శిలువేరు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆర్టీసీ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు మాట్లాడుతూ, కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని,వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు.కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక సిపిఐ పోరాటం ఉందని అన్నారు.గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని,హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు,ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు.మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో,కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు,సమావేశాలు,ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం,తలారి రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఊట్ల రామకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ, జల్లా బ్రహ్మం, నరసింహారావు, నాయకర్, పొన్నవెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి




**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఆవిష్కరించారు. పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ, కుటుంబ సభ్యులకి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వరంగల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజితోత్సవ బహిరంగ సభలో పాల్గొనడానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, పల్లపు శంకర్, యంజాల అర్జున్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సాయం

### ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్



**ఏటూరు నాగారం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు జిల్లా రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏటూరునాగారం మండలం చిన్నబోయినపెల్లి గ్రామ కాంగ్రెస్ యూత్ కమిటీ అధ్యక్షుడు గంట ఠాగూర్ ను స్థానిక కార్యకర్తలతో కలిసి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాతో పాటు కృషిచేసి నా అడుగులో అడుగు వేసి నా వెంట నడిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అందించే పథకాలను సకాలంలో అందరికీ అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పనపల్లి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, మండల యూత్ కోశాధికారి పోలం వెంకటేష్, నాయకులు ఆతుకూరి నేతాజీ, సర్దార్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గానుగపెంటలో ఏనుగుల మంద హల్ చల్

### తీవ్రంగా నష్ట పోయిన రైతుల పంట



**చంద్రగిరి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గానుగపెంట పంచాయతీలో మళ్ళీ ఏనుగులు మంద శనివారం రాత్రి హల్చల్ చేసి పంట పొలాలను ధ్వంసం చేసి తీవ్ర నష్టం కలిగించి బీభత్సం సృష్టించాయి.ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లి దీన్ని గమనించిన రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. గానుగపెంట పంచాయతీలో రైతు రమేష్ చెందిన మల్బరీ షేడ్, అరటి, మామిడి, వరి, టెంకాయ చెట్లను పంటలను ధ్వంసం చేశాయి. చేతికి వచ్చిన పంటను నష్టం చేస్తున్న ఏనుగులు,నష్ట పోయిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం వేడుకొన్న రైతులు.సాగు చేసుకున్న పంటలను పంట చేతికి వచ్చే సమయంలో ఏనుగులు దాడి చేసి తీవ్రంగా నష్టపరచడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాపయ్య గారిపల్లిలో శనివారం రాత్రి ఏనుగులు మళ్లీ పంట నష్టం కలిగించాయి. రైతులు జి.రమేష్, జి.రాఘవులు (గానుగపెంట), పి.సోమశేఖర్, టి.గురుదేవ, కె.సురేంద్ర రెడ్డి,బి.బాబు (ధనుజవారిపల్లి) పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి చర్యలకు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు పేర్కొన్నారు.

# కంటి కార్నియా ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.మోదిని




**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కంటి ఆరోగ్యం అతి సున్నితమైనదని, ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగ పాటించాలని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని పంఢర్ పూర్ కర్ వెల్లడించారు. కంటికి ముందు భాగంలో ఉన్న నల్ల పాపను వైద్య పరిభాషలో కార్నియా అంటారని పేర్కొన్నారు. కార్నియా కంటికి ప్రధానమైన రక్షణ పొర అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పరిధిలోని మెహిందీ పట్నం లోని సరోజినీ దేవి కంటి ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి అనారోగ్య సమస్యలకు అన్ని వైద్య సేవలతో పాటు కార్నియా అనారోగ్యానికి సబ్ స్పెషాలిటీ కార్నియా వైద్య విభాగం ఉందని తెలిపారు. ఓపి వైద్య విభాగంలో సంబంధిత వైద్య నిపుణులు. కార్నియా అనారోగ్యానికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఓ.పి వైద్య విభాగంలో రోజుకు వంద మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. నెలకు సుమారు 200 మందికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. కార్నియా అనారోగ్య సమస్యలు ఏర్పడడానికి కారణాలు తెలిపారు. ప్రమాదవశాత్తు కార్నియకు దెబ్బ తగలడం, నాపరాతి గని కార్మికులు నాపరాతి గనిలో పనులు చేసేటప్పుడు నాపరాతి చిన్న చిన్న ముక్కలు కార్నియకు తగలడం వలన, వెల్డింగ్ దుకాణాలలో ఇనుప పరికరాలను వెల్డింగ్ చేసే సమయంలో ఇనుప ముక్కలు (మెటల్ ) తగలడం మూలాన, రైతులు పొలాల్లో వ్యవసాయ పనులు చేసేటప్పుడు వివిధ చెట్ల కొమ్మలు బలంగా తగిలినప్పుడు, దుమ్ము ధూళి ఉండే ప్రదేశాలలో అధిక రోజులు గడపడం మూలాన కార్నియా కి అనారోగ్య సమస్య ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ఇది అల్సర్ వ్యాధికి దారితీస్తుందని వివరించారు. పైన సూచించిన కారణాలతో పాటు వివిధ కారణాల వలన నల్ల పాప తెల్ల బడి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. నల్ల పాప తెల్ల బడిన వారికి కార్నియా ట్రాన్స్ ప్లాంట్ లో భాగంగా శస్త్ర చికిత్స ద్వారా కాంటాక్ట్ లెన్స్ అమర్చడం జరుగుతుందని విశ్లేషించారు. ఏ కారణం తో అయినా కానీ ప్రమాదవశాత్తు అనుకోకుండా కంటికి దెబ్బ తగిలినప్పుడు, అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించడం శ్రేయస్కరమని హితవు పలికారు. సరోజినీ దేవి ఆసుపత్రిలో (ఐ బ్యాంక్) కంటి నిధి ఉందని గుర్తు చేశారు.టి.ఎల్ కపాడియా ద్వారా ఐ బ్యాంక్ నిర్వహించడం జరుగుతుందన్నారు. చూపు కోల్పోయిన వారికి కార్నియా ట్రాన్స్ ప్లాంట్ ద్వారా కాంటాక్ట్ లెన్స్ అమర్చడం జరుగుతుందని, దీంతో మళ్ళీ చూపు చూడడం ప్రారంభం అవుతుందని స్పష్టంగా వివరించారు. కార్నియను దానం చేసేవారు మనిషి చనిపోయిన వెంటనే 9121433434 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. మనిషి చనిపోయిన ఆరు గంటల లోపు ఈ ప్రక్రియ కొనసాగించవలసి ఉంటుందని తెలియజేశారు. కార్నియా దానం చేయడం వలన ఇద్దరికీ చూపు కల్పించిన వారు అవుతారని వారు తెలిపారు.

## కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఛలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజోత్సవ విజయవంతం కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ఉదయం ఉప్పల్ బాగాయత్ లోని స్వయంభూ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ బహిరంగ సభకు ఉప్పల్ ప్రజలు పెద్ద ఎత్తున స్వయంగా తరలి వస్తున్న వారికి స్వాగతం పలికేందుకు అవసరమైన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మళ్లీ కెసిఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.స్ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి: శ్రీహరి గౌడ్




**ధమ్మాయిగూడ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పాక్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని టు బి హెచ్ కె పేస్ టూ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమాయక భారతీయులు ప్రాణాలను కోల్పోయిన ఘటన పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పాలిస్తున్నా ఉగ్రవాద కుక్కల పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ముందు ముందు జరగకుండా పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఉక్కు పాదము మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం మరణించిన భారతీయుల పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ నివాళులర్పించి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చారి, కాలనీవాసులు ఆదిమూలం కరుణాచారి, గుల్ల శ్రీనివాస్, లక్ష్మణ్, అమూ, గుల్ల రేణుక, ఏ సుజాత, లక్ష్మి, సోమ్లా నాయక్, చింతల సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు నియంత్రణలో శ్రమించిన వారికి డీజీపీ రివార్డులు



**వరంగల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** విస్తృత స్థాయిలో మత్తు పదార్థాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ డీజీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్స్ అధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టుకొవడం శ్రమించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, సుధాకర్ రెడ్డి, సార్ల రాజు, శ్రీధర్ ను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సందర్భంగా రివార్డులను అందుకున్న అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభి నందించారు.

## బిఆర్ఎస్ వరంగల్ సభకు కదిలిన గులాబీ దళం




**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజోత్సవ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల అంజయ్య కీసర్ల సత్తిరెడ్డి మాట్లాడుతూ 25వ వసంతాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం కాబోతుందని వారు అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో బిఆర్ఎస్ రజోత్సవ సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలు చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చి నా టిఆర్ఎస్ పార్టీ అధికారులకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని సవాల్ విసిరారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ విజయకేతనం చూపిస్తదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మట్టిపెల్లి వెంకటేశం మేడ్ పరమేష్ నలబోలు మచ్చ గిరి ఏనుగుల మల్లయ్య ఎర్రబోయిన రామలింగం సంగపాక స్వామి సలిగంజి ఎల్లయ్య చిల్లర మల్లయ్య చిల్లర శంకరయ్య శ్రీను పైల్ల యాదయ్య సంగిశెట్టి ప్రభాకర్ వడ్డబోయిన నరేష్ ఏనుగుల పర్వతాలు రుద్ర పెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా మోసిన వారికే అన్ని రకాల పదవులు




## కాంగ్రెస్ పార్టీ డివిజన్, బ్లాక్ కమిటీలకు పోటా పోటీగా దరఖాస్తులు

**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ పార్టీ కోసం పని చేసిన వారికే అన్ని రకాల నామినేటెడ్ పదవులను ఇవ్వనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పారిజాత రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి ఉప్పల్ బగాయత్ లోని ఓ ఫంక్షన్ హాల్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకుని పని చేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డివిజన్, బ్లాక్ కమిటీలను ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి లకు ఔత్సాహికులు ఈ రెండు రకాల పోస్టులకు పోటాపోటీగా దరఖాస్తు చేసుకుంటున్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి, హరివర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు, చెర్లపల్లి, ఉప్పల్,కాప్రా డివిజన్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, రజిత రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ, యూత్ కాంగ్రెస్,ఎస్ సి సెల్,బీసీ సెల్, ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచి పోయేలా బిఆర్ఎస్ సభ

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా తెలంగాణ ఆత్మగౌరవ జెండా బీఆర్ఎస్ పార్టీ జెండా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రజితో సభకు తరలి వెళ్తున్న బస్సులను కార్లను ఉప్పల్ బాగయత్ లో మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సభకు తరలి వెళ్లారు. ఓరుగల్లు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పల్ నుండి భారీగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనీవిని ఎరుగని రీతిలో రజిత ఉత్సవ సభ జరగబోతుందని ఇది చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రజతో త్సవ సభకు బయలు దేరిన నాయకులకు, కార్యకర్తలకు జనగామలో భోజన సదుపాయాలను ఎమ్మెల్యే కల్పించారు.

# గృహ నిర్మాణ కార్మికులకే ఇల్లు లేవు

## అధ్యక్షులు మళ్ల కుప్పం శేఖర్




**తిరుపతి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** గృహ నిర్మాణ కార్మికులకే ఇల్లు లేదని ఆ సంఘం అధ్యక్షులు మల్ల కుప్పం శేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఆదివారం స్థానిక బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కొర్లగుంట తిరుమల బైపాస్ రోడ్డు శ్రీ ద్వారక శిరిడి సాయిబాబా మందిరం నందు అధ్యక్షులు మలకుప్పం శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది కిగృహ నిర్మాణం మనం పని చేస్తూ ఉన్న కానీ మనకు ఉండడానికి ఇల్లు లేదు నివాసం లేక రోడ్ల పైన బాడుగ ఇంట్లో జీవనం కొనసాగిస్తున్న కనుక మనకి ఇళ్ల స్థలాలు కోసం పోరాటం చేయాలని అదేవిధంగా కార్మికులకు వర్షాకాల సమయంలో పని లేక ఆకలితో అలమటిస్తున్నారు. కాబట్టి వాళ్లకి ప్రభుత్వం ద్వారా భరోసా కల్పించాలని కార్మికులు సాధారణ మరణం చెందిన సాధారణ ఆంగ్ల వైఖరి ఏర్పడిన ప్రభుత్వం ద్వారా వారికి ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది కార్మికులందరూ కూడా నూతన సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలని యూనియన్ లో నెంబర్ గా ఉండాలని కోరడం జరిగినది, మే డే కార్యక్రమం ఘనంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమం కి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల కుప్పం శేఖర్ ఫౌండర్ తంగవేలు మేస్త్రి, ఉపాధ్యక్షులు అల్లాబక్ష, ప్రధాన కార్యదర్శి జె రమణ, ట్రెజరర్ సుబ్రమణ్యం, కార్యదర్శి జీవి రమణ, వై జగన్నాధం, విజయ్ కుమార్, ఎం రమణ, కృష్ణమూర్తి, గుంజ శ్రీనివాసులు, రాజశేఖర్, ప్రసాద్,రమేష్ నాయుడు, గోవిందరాజులు, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండించిన: సిఐటియు




**నాచారం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాశ్మీర్ పహల్గాంలో సాధారణ పౌరులు పర్యాటకులపై చేసి 26 మందిని కాల్చి చంపడం జరిగింది. ఈ దాడులకు వ్యతిరేకంగా సిఐటియు నాచారం కమిటీ పి గణేష్ ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో ప్లే కార్డ్స్ ప్రదర్శించి సిఐటియు జెండాలతో నినాదాలు చేస్తూ దాడులను ఖండించండి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని దాడులకు ప్రతి దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన దాడిపై నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని అన్నారు. దాడి జరిగిన తర్వాత 30 నిమిషాల తర్వాత ఆర్మీ సైనికులు చేరుకోవడం జరిగింది. ఆ ప్రాంతం ఆర్మీ ఆధ్వర్యంలో లేకుండా ఉండడం మూలంగా ఈ పెద్ద ఎత్తున మారణ కాండకు ఉగ్రవాదులు పూనుకోవడం జరిగిందని అన్నారు కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే పర్యాటక అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఉగ్రవాదులకు కంటగింపుగా ఉన్న సందర్భంగా పర్యాటకులను బెదిరింపులకు భయభ్రాంతులకు చేసి భవిష్యత్తులో కాశ్మీర్ ను అభివృద్ధి చెందకుండా చూసే క్రమంలో ఈ కుట్ర కోణం దాగి ఉందని అన్నారు. అందులో భాగంగానే 26 మంది నీ చంపడం జరిగింది. ఆ తర్వాత పర్యాటకులు వేలాది మంది వెనక్కి వెళ్లి నటువంటి పరిస్థితి కేవలం ఉగ్రవాదులు అభివృద్ధి చెందకుండా చేయాలని చూసినటువంటి పరిస్థితి చూస్తున్నాము. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. అట్లాగే కాశ్మీర్ ఎల్ఓసి ప్రాంతంలో సైనిక బలగాలను పెంచాలని అధునాతన ఆయుధాలతో గస్తీ చేపట్టాలని ఆ ప్రాంతాన్ని మొత్తం జల్లెడ పట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేకపోతే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు అనేక చోట్ల పాల్పడి స్థానిక ప్రజలను పర్యటనకులను భయాందోళన గురి చేసే పరిస్థితి ఉండే విధంగా చూస్తారు. కావున భారత ప్రజలను ఐక్యమత్యంగా ఉంచడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి సరైన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత వెనువెంటనే ప్రభుత్వం కొన్ని కఠిననిర్ణయాలు తీసుకున్న సందర్భం చూస్తున్నాం అవి భవిష్యత్తులో మనకు ఏ మేరకు ఉపయోగపడతాయని ఇప్పుడే చెప్పలేము భారత ప్రజలను కాపాడు కోవడంలో భారత ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి పి.ప్రభాకర్, సత్యనారాయణ, కనకయ్య, నాగభూషణం వీరయ్య, కృష్ణ, కిరణ్, రవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ



**నాచారం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వరంగల్ లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు నాచారం డివిజన్ నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు సుమారు 400 మంది సభకు తరలి వెళ్లారు. స్థానిక కార్పొరేటర్ శాంతి జెండా ఊపి ర్యాలీ నీ ప్రారంభించారు. కాలనీలలో, బస్తీలలో బిఆర్ఎస్ జండా ఎగరవేసి కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ర్యాలీకు బయలుదేరారు అనంతరం నాచారం నుండి హబ్సిగూడ వరకు ర్యాలీ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా తెలంగాణ ఆత్మగౌరవ జెండా మన బి ఆర్ ఎస్ పార్టీ జెండా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. భారీ ఎత్తున కార్యకర్తలు ఓరుగల్లు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పల్ నుండి భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు బయలు దేరిన మల్లాపూర్ నేతలు



**మల్లాపూర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రజతోత్సవ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలల్లో మరియు బస్తీలల్లో బి ఆర్ ఎస్ పార్టీ జండాలను ఆవిష్కరణ చేసి, అనంతరం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పులా మాల వేసి అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల స్థూపనికి నివాళులు అర్పించి. భారత రాష్ట్ర సమితి పార్టీ జండా ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ 25 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు రజతోత్సవ వేడుకల్లో పాల్గొనందుకు ఛలో వరంగల్ అంటూ నినాదాలు చేస్తూ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వజ్రోత్సవ సభకు తరలిన బాంజిపేట గులాబీ శ్రేణులు




**రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రఘునాథ్ పల్లి మండలం భాంజిపేట గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గులాబి జెండా ఎగరవేసి బస్సును ప్రారంభించిన చాట్ల శ్రీనివాస్, వరంగల్ ఎల్కుతుర్తి లో నిర్వహించే రజితోత్సవ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు వెంకటేష్ గౌడ్, న్యాయవాది,బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ గౌని శ్రీనివాస్ గౌడ్ కనికటి భాస్కర్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ మహేందర్ కోనేటి శ్రీనివాస్ గవ్వల బిక్షపతి గణేష్ చాట్ల వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ గోరియ శ్రీశైలం మాజీ వార్డు మెంబర్ పగిడిపల్లి రాజు గౌడ్ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు చిక్కిడి బిక్షపతి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు.

## సినీ డైరెక్టర్ నక్కిన త్రినాధరావు జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** సినీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ నక్కిన త్రినాథ రావు జన్మదిన సందర్భంగా ఆదివారం ప్రొడ్యూసర్ దాసరి కిరణ్, గడ్డం రవి కుమార్, వై.వి.రెడ్డి, రైటర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కిరణ్, రాజేష్ తదితరులు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో డైరెక్టర్ గా ప్రొడ్యూసర్ గా మరెన్నో ప్రాజెక్టులను చేపట్టి విజయం సాధించాలని ఆకాంక్షించారు. సినీ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న నెక్కిన త్రినాధరావు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ సభకు వెనికిరాల గ్రామ నాయకులు



**బీబీనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** టిఆర్ఎస్ బహిరంగ సభకు వీనికిరాల గ్రామం నుండి మాజీ ఎమ్మెల్యే రైల్వే శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయలుదేరారు. బి ఆర్ఎస్ పార్టీని స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసినటువంటి బహిరంగ సభకు అధిక సంఖ్యలో బీబీనగర్ మండలం నుండి ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నాలాన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు అధిక సంఖ్యలో బయలుదేరుతున్నారని బిబినగర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాసమల్ల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉత్సాహంగా చల వరంగల్ అంటూ ఆటపాటలతో సందడి చేస్తూ బయలుదేరారు.

## బిఆర్ఎస్ ర్యాలీకి కరీంనగర్ నేతల హాజరు



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన రజతోత్సవ సభకు మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేతృత్వంలో కరీంనగర్ జిల్లా నుంచి పలువురు ప్రముఖ నాయకులు తమ పార్టీ శ్రేణులతో భారీ సంఖ్యలో తరలివెళ్ళారు. ప్రజల్లో ఉత్సాహం నింపేందుకు, పార్టీ స్ఫూర్తిని మరింతగా వ్యాప్తి చేయడంలో ఈ రజతోత్సవ ర్యాలీ ప్రత్యేకమైన పాత్ర పోషించనుందని ఈ సందర్భంగా ఎంఎల్ఏ గంగుల కమలాకర్ తెలిపారు. పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగొడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్షేడ్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు రామోజీ తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, రాజ్ కమల్, ముత్తునూరి గుండేటి కుమార్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## మత్స్యసహకార సంఘం అభివృద్ధికి భద్రు కృషి

### దుబ్బతండాలో లావుడ్యా భద్రు సంస్మరణ సభ



**కారేపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** సింగరేణి మండలపరిధిలో దుబ్బతండా మత్స్యసహకార సంఘం 2011 నుండి అమరజీవి లావుడ్య భద్రు కృషితో అభివృద్ధి పథంలో నడుస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. ఆదివారం దుబ్బతండాలో జరిగిన భద్రు సంస్మరణ సభ మత్స్యసోసైటీ అధ్యక్షులు గుగులోత్ వీరు అధ్యక్షతన జరిగింది. ముందుగా భద్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఈనెల 24వ తేదిన భద్రు మృతి చెందటం కుటుంబానికే కాక అందరిని కలచి వేసిందన్నారు. అందరు కలివిడిగా ఉంటూ ఎవరికి కష్టమొచ్చినా తానున్నానంటూ ముందే భద్రు మనలను శాశ్వతంగా విడిచి పోవటం బాధకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సంఘం ఉపాధ్యక్షులు బానోత్ బావుసింగ్, ప్రధాన కార్యదర్శి బానోత్ హనుమా, సభ్యులు బానోతు లక్ష్మన్, బాలాజీ, పాల్తియా లాలు, బానోత్ రమేష్, భానోత్ శ్రీరాములు, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కురుమ సంఘం భవనములో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కడారి అయిలన్న కురుమ మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ కార్పొరేషన్ లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల కురుమలకు ఇప్పటికైనా సపరేట్ గా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణలో అధిక జనాభా గల కురుమలకు సమ న్యాయం జరగాలంటే సపరేట్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సమగ్ర కులగననలో అన్ని కులాల , అతి తక్కువ శాతం ఉన్న కులాల జనాభాను లెక్కించి నప్పటికిని కురుమ కులం పేరును, కురుమ కులం జనాభా ఎంతో బి సి బి క్రమ సంఖ్య 11 జనాభా ఎంతో ప్రభుత్వం బహిరంగ పరచాలన్నారు. ఇతర వేరే కులంలో చూపించడం చాలా అన్యాయం అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కురుమల జనాభా ఎంతో కులగనన సర్వే చేసినదాని ద్వారా బహిరంగ పర్చాలన్నారు. లేదా మా సంఘం ద్వారా మేము గ్రామ గ్రామాన తిరిగి ఏ గ్రామంలో ఎంత జనాభా ఉన్నదో లెక్కించి మేమే చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనినైనా లెక్కలోకి తీసుకొని మా జనాభా ప్రాతిపదికన అన్ని రకాలుగా, అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపల్లి లచ్చయ్య కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, విద్యా కమిటీ అధ్యక్షులు పోలె శ్రీనివాస్ కురుమ, కురుమ వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మీస బీరయ్య కురుమ, కురుమ మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రే పావని కురుమ, కురుమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సెవ్వల్ల అక్షయ్ కురుమ, గుంట అజయ్ కురుమ, కర్రె రవి కురుమ తదితర కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో వాహనాల తనిఖీలు



**నారాయణపేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు, సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ కి వచ్చి పోయేటప్పుడు ఏమరపాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహన దారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట పోలీసులు ఏ ఎస్ ఐ ఆంజనేయులు, హెచ్ సి నారాయణ, సంతోష్, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేయాలి

### బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి బీసీ ఉద్యమం ప్రారంభం అవుతుందని 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధన సమితి నాయకులు అన్నారు. ఆదివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధన సమితి నాయకులు బీసీ కులాల సంఘ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలుగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, శివార్చక విజయ్ కుమార్, మల్లిఖార్జున్, శివ శంకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా కేంద్రాలలో నిరహర దీక్షలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలాగా 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ కులాలతో సమ్మెలు, రీలే నిరహార దీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామన్నారు. అనంతరం కొల్లాపూర్ తాలూకా తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం



### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**గన్నేరువరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండలం లోని గునుకులకొండాపూర్ గ్రామంలో ఆదివారం సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. మోలుగురి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరు అయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అంతరాలు లేని సమసమాజ స్థాపన పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలపై ఉద్యమ పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్ట్ లకు ప్రజలు అండగా నిలవాలి అని కోరారు. గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ పిలుపు నీచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని మార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలతో సమసమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం దేశంలోనే మొట్ట మొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు నిరుద్యోగ భృతి ఉద్యోగాల కల్పన పెన్షన్ పెంపు రైతుల రుణమాఫీ తదితర హామీలను నెరవేర్చాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా చెరుకు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి లు గా మోలుగురి సంపత్, ముల్కల పవన్, కోశాధికారీగా కూన కిష్టయ్య, కార్యవర్గ సభ్యులు గా కోర్వి చెంద్రయ్య,చొక్కాల రాజు, చొక్కాల సురేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్ సిపిఐ మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కార్యకర్తలు కొమురయ్య, తిరుపతి, సంపత్, కూన రవి, పోచయ్య, రాములు, భాస్కర్, ఓదాయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో ఆదివారం నాడు వరంగల్ లో జరగబోయే టిఆర్ఎస్ 25 సంవత్సరాల రచతోత్సవ బహిరంగ సభ సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బైపాస్, హిల్ కాలనీ మెయిన్ బజార్ నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీఎం సి కోటిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరవేసి, ఛలో వరంగల్ కర్యక్రమాన్ని టిఆర్ఎస్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటి రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ ఈరోజు అంచలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకుందంటే కేసీఆర్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. కొన్ని లక్షల మంది కార్యకర్తలు కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని, రాబోయే రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జీ,జిల్లా మైనార్టీ నాయకులుసయ్యద్ మక్సూద్, లక్ష్మణ్ నాయక్, కాంపల్లి రామస్వామి, చంద్రమౌళి నాయక్, అర్జున్ నాయక్, శివ, హాజీ, షరీఫ్ అలియాస్ లడ్డు అన్వర్, మహేష్ బహదూర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కోనో కార్పస్ మొక్కపై నిరాదార నిందలు

- కోనో కార్పస్ కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకు ఆక్సిజన్ అందిస్తుంది
- ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.బయ్యపు రెడ్డి

**తిరుపతి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కోనో కార్పస్ మొక్క పై నిరాదార నిందలు ఆపి రక్షించండి అని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాలలో కోనో కార్పస్ మొక్కపై నిరాదార నిందలు వేస్తూ ప్రజలలో భయాందోళలను కల్పిస్తూ విధ్వంసం చేయడాన్ని ఆపి, బహుళ ప్రయోజనాలు గల కోనో కార్పస్ మొక్కలను రక్షించాలని ప్రముఖ పర్యావరణ వేత్త ,వందలాది నీటిపారుదల ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇప్పించడానికి తోడ్పడిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ వృక్షశాస్త్ర ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి విజ్ఞప్తి చేశారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో కోనో కార్పస్ మొక్కలపై మీడియాతో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ కె. బయ్యపురెడ్డి




ప్రసంగిస్తూ కోనో కార్పస్ మొక్క ప్రపంచంలో మొదట యమెన్ దేశంలో సహజ సిద్ధంగా పెరుగుతూ నేడు ప్రపంచంలో అత్యధిక దేశాలకు విస్తరించిందని తెలిపారు. దుబాయ్, కువైట్, అబూదబి లాంటి గల్ఫ్ దేశాలలో నీరు లభించక పోయినప్పటికీ కోనో కార్పస్ మొక్కలు ఆయా దేశాల మొక్కలలో 70 శాతానికి పైగా పెరిగి పచ్చదనాన్ని అందిస్తున్నాయన్నారు. కోనో కార్పస్ పర్యావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ ను అత్యధికంగా తీసుకుంటూ, అత్యధిక ఆక్సిజన్ ను అందిస్తున్న చెట్టు అని తెలుపుతూ చాలా వేగంగా పెరుగుతుందన్నారు. అన్ని రకాల నేలల్లో పెరుగుతుందని, కలుషితమైన నీటిని, కలుషితమైన భూమిని కాపాడుతుందన్నారు. వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం నుండి ప్రజలను రక్షిస్తుందని ఎలాంటి నిర్వహణ వ్యయం లేకుండా అభివృద్ధి చెందుతుందన్నారు. కోనో కార్పస్ విదేశీ మొక్క అనే విమర్శను ఖండిస్తూ టమాటా, ఆలుగడ్డలు, గోధుమలు, మొక్కజొన్న, కాఫీ, టీ, పొగాకు, మిర్చి లాంటి పంటలన్నీ విదేశాల నుండి తెచ్చుకున్నవే అని గుర్తు చేశారు. అలర్జీ, ఆస్మా లాంటి సమస్యలు వ్యక్తిగతమైనవని తెలుపుతూ బెంగళూరులోని అంతర్జాతీయ విద్యాసంస్థలలో వేలాది కోనో కార్పస్ మొక్కలతో నిండి ఉన్నాయని ఏ ఒక్క విద్యార్థికీ ఆస్మా, అలర్జీ లాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదని నిరాదారమైన ఆరోపణ అని తెలిపారు. ఏ మొక్క కల్పతరువు కాదని కొన్ని మొక్కలు పండ్లను, మరికొన్ని మొక్కలు పువ్వులను, కలపను అందిస్తే కోనో కార్పస్ పర్యావరణహితంగా అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్ ని తీసుకొని అత్యధిక ఆక్సిజన్ ను అందించే మొక్క అని తెలిపారు. కోనో కార్పస్ పై ఒక పిట్ట కూడా వాలదనే ఆరోపణపై వివరణ ఇస్తూ కోనో కార్పస్ మొక్క గుబురుగా పెరుగుతుందని, గూళ్ళు పెట్టుకోవడానికి అనువుగా ఉండదని వివరించారు. పారిశ్రామిక వాడలు, రహదారులు, డివైడర్ల పై నాటితే వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిజ నిర్ధారణ కమిటీనీ పర్యావరణ వేత్తలు, సైంటిస్టులు, ప్రముఖ వైద్యులతో ఏర్పాటు చేసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. గూగుల్ సంస్థ కు చెందిన జెమిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభిప్రాయ ప్రకారం కోనో కార్పస్ మొక్క బహు ప్రయోజనాలు ఉన్నాయని తెలిపిందని వివరించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచంలో సగటున ఒక్కొక్క మనిషికి 422 చెట్లు ఉండగా బ్రెజిల్ లో 1500, అమెరికాలో 720, కెనడాలో 318, చైనాలో 140 చెట్లు ఉండగా భారతదేశంలో కేవలం 28 చెట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ప్రొఫెసర్ ఎ.ఆర్. రెడ్డి కోనో కార్పస్ పై పరిశోధనలు చేసి పర్యావరణం నుండి అత్యధికంగా కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకునే మొక్క అని రుజువు చేశారన్నారు. జన చైతన్య వేదిక తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలలో కోనో కార్పస్ పై ఉన్న అపోహలను తొలగించడానికి, వాటి ప్రయోజనాలను వివరించడానికి సదస్సులు, చర్చ గోష్టులు నిర్వహిస్తామని తెలిపారు. బహుళ ప్రయోజనాలను అందించే కోనో కార్పస్ మొక్కలను రక్షించడానికి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వృక్ష ప్రేమికులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ ఇ.ఫల్గుణ కుమార్, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ మెంబర్ సెక్రటరీ ఎస్వి యూనివర్సిటీ జియాలజీ ప్రొఫెసర్ టి.వి.కృష్ణారెడ్డి, ఆల్ ఇండియా నేషనల్ బిసి ఫ్రంట్ కన్వీనర్ కే.ఎం.ఎల్.నరసింహ తదితరులు ప్రసంగించారు. ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి కోనో కార్పస్ మొక్కలపై అందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందర్నీ ఆకర్షించింది. అని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అన్నారు.



ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ 25 వ రజితోత్సవాల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ నుండి బయలుదేరుతున్న నాయకులకు కార్యకర్తలకు తమ వంతు చిరు సహాయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వాటర్ బాటిల్స్ ను తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు, ఉద్యమకారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


*-ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి



**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా మండలంలో ఐకెపి సింగిల్ విండో కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేవిదంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడ టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా దాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ కల్పించాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వం మధ్యన ఎలాంటి సమస్యలు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.



బాగ్ అంబర్ పేట్ డివిజన్ శారద నగర్ లో ఆదివారం సాయంత్రం చెట్టు విరిగి రెండు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

*-బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

# కార్యకర్తలపై కేసీఆర్ ఆగ్రహం



**వరంగల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వరంగల్లో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ కార్యకర్తలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రసంగం మధ్యలో సీఎం సీఎం అంటూ నినాదాలు చేయడంతో వారిపై ఆయన చిరాకు పడ్డారు. బుద్ధి ఉందా లేదా అంటూ వారిపై విరుచుకుపడ్డారు. గమ్మున ఉండాలంటూ కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చారు.

# ఘట్కేసర్ లో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరైన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పావని



**ఘట్ కేసర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** నీటి యువతరానికి బ్యాడ్మింటన్ చాలా అవసరమని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఆపద్ధర్మ చైర్మన్ ముల్లి పావని యాదవ్ అన్నారు. ఆదివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ఫ్యాట్ బాయ్ అకాడమీలో నిర్వహించిన బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఆమె ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్ చేసిన ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మండల యువతరం శారీరకంగా ధృవత్వాన్ని పెంపొందించుకుంటూ మానసికంగా, బుద్ధి బలం, మణికట్టు దృఢత్వం బలపడుతుందని దీంతో ప్రత్యర్థులను మట్టి కల్పించే గొప్ప మేధస్సు శక్తి కలుగుతుందని ఆమె అన్నారు. బ్యాడ్మింటన్ లో యువతకు గొప్ప మేధస్సు శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. యువతరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసి పోటీలను నిర్వహించిన ఆమె ప్రతి యువత ఉన్నత స్థాయికి ఎదగాలని కార్యక్రమాన్ని నిర్వహించారని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బ్యాడ్మింటన్ ఆటోలో యువతరం శక్తివంతులుగా తయారవుతారని ఆయన తెలిపారు. టెన్నిస్, బ్యాడ్మింటన్ ఈ ఆటల్లో దాదాపు కొంత వరకు పోలికలుంటాయి. అదే విధంగా తేడాలు చాలానే ఉంటాయని అన్నారు. అయితే దేని ప్రత్యేకత దానిదే. దేనికి ఏదీ తీసిపోదు. టెన్నిస్‌కు కండబలంతో పాటు బుద్ధి బలమూ కావాలి కానీ బ్యాడ్మింటన్‌కు బుద్ధబలమే ప్రధానం, అదే బ్యాడ్మింటన్‌లో ప్రత్యేకం అని అన్నారు. చేతి మణికట్టుతో ఇంద్రజాలం చేస్తే ప్రత్యర్థి ఎవరైనా సరే మట్టికరవాల్సిందేనన్నారు. టోర్నీ ఏదైనా సరే టైటిల్ వశం అవ్వాల్సిందే, దీన్ని బట్టి బ్యాడ్మింటన్ కు ఎంత ఆసక్తిగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదని ఆయన అన్నారు. నిజానికి బ్యాడ్మింటన్ అంటే ఇంతకుముందు భారత్‌లో పెద్దగా ప్రాధాన్యముండేది కాదన్న విషయం అందరికీ తెలిసిన విషయమే. అలాంటి పరిస్థితుల్లో ప్రత్యేకించి దేశంలో క్రికెట్ రాజ్యమేలుతున్న తరుణంలో ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీ ప్రస్తుతం అందరి అభిమానాన్ని చూరగొనే స్థాయికి చేరుకుందంటే దాని వెనుక భారత షట్లర్ల కొన్నేళ్ల శ్రమ, పట్టుదల, దీక్ష దాగి ఉన్నాయని తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి గా చైతన్య గ్రూప్ 6 వేల రూపాయలు, రెండవ బహుమతి గా సతీష్ నాగరాజు 3 వేల రూపాయలు, మూడవ బహుమతి వేయి రూపాయలు అంధుచమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్ , సిఐ బాల్ రెడ్డి, జగన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, %ంషె% సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, కోచ్ అజయ్, భాస్కర్, నాయకులు కడుపొల్ల రాజు, పిట్ల విజయ్, వివిధ హోదాలో ఉన్న పోలీస్ అధికారులు, హైద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయిపేటలో కొవ్వొత్తుల ర్యాలీ



**రంగసాయి పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేట జంక్షన్ లో ఆదివారం సాయంత్రం టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో అమాయకులైన భారతీయ టూరిస్ట్ ల పైన పాకిస్తాన్ ఉగ్రవాద ముష్కరులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ఆదివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దామర కొండ సదానందం పాకిస్తాన్ ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పాకిస్థాన్ తుడిచిపెట్టే విధంగా మన భారతదేశం అడుగులు వేయాలని దానికి మన భారతీయ పౌరుడు ప్రతి ఒక్కరు అండగా ఉంటారని అన్నారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జడల శ్రీనివాసరావు ఆర్థిక కార్యదర్శిలు కడారి మహేశ్వర్ బండ గౌరీ శంకర్ వల్లజి నరసింహస్వామి ఎండి జలీల్ కూసూరి రమేష్ కే.రాకేష్ కుమార్ స్వామి మానుపాటి వెంకటేశ్వర్లు పాక శ్రీనివాస్ ఏలుగు రవికుమార్ పాకాల చంద్ర శేఖర్ గుండు శ్రీరంగం పోషాల చంద్రయ్య వేముల నాగేందర్ తోపాటు ఉపాధ్యాయ పరపతి సంఘానికి సంబంధించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పేసి కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారికి మా ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నాం. జై భారత్ జై జై భారత్ నినాదాలు చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం పూబెల్లి పంచాయితీ లో పైలెట్ ప్రాజెక్టు కింద 83 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దగ్గరుండి ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతగా కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ పూణెం సురేందర్, చీమల బక్కయ్య, జోగ శ్రీకాంత్, అధికారులు, సెక్రెటరీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ కురుమ సంఘం నూతన కార్యవర్గం




**చిలుకానగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కురుమ సంఘం చిలుక నగర్ నగర్ డివిజన్ ఎన్నికలు ఉప్పల్ లోని బీరప్ప స్వామి దేవాలయంలో ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ, కడకంచి ఎట్టయ్య కురుమ, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ముఖ్య అతిథిదులుగా గొరిగే మల్లేష్ కురుమ రాష్ట్ర కార్యదర్శి, గొరిగి రమేష్ కురుమ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ వీరయ్య కురుమ, డాక్టర్ లక్ష్మయ్య కురుమ ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్, చెన్నయ్య కురుమ ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్, రేవు కిష్టయ్య కురుమ అధ్యక్షులు జోన్, చౌదరపల్లి పర్వతాల కురుమ జోన్ ప్రధాన కార్యదర్శి, జన్ని రఘు కురుమ వెలుగుట చైర్మన్, డాక్టర్ రమాదేవి, మోటే నరసింహ కురుమ, కర్రే శ్రీనివాస్ కురుమ శాగ పెంటయ్య కురుమ, బట్కిరి బీరప్ప కురుమ. బోడపట్ల కనకయ్య కురుమ, దాసరి కొండ లక్ష్మయ్య, మరాటి వెంకటేశం కురుమ, దయ్యాల శ్రీశైలం కురుమ, హాజరయ్యారు. కాశ్మీర్ లో స్వర్గస్థులలైన హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. చిలుకానగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా గొరిగే ఐలయ్య కురుమ,ఉపాధ్యక్షులుగా బోడపట్ల రాజు కురుమ, మరాఠీ శ్రీనివాస్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా చిన్నం సిద్ధులు కురుమ, సంయుక్త కార్యదర్శిగా నర్రి మహేందర్ కురుమ, సహాయ కార్యదర్శిగా బుగ్గ సాయి బాబా కురుమ,కోశాధికారిగా కౌశిక సత్యనారాయణ కురుమ, సలహాదారులుగా ఆవుల లక్ష్మయ్య కురుమ, కమిటీ సభ్యులుగా కడగంచి రామాంజనేయులు కురుమ, డాక్టర్ రమాదేవి కురుమ, బండ చంద్రశేఖర్ కురుమ, రాజగిరి కమల కురుమ, మెట్టు రమేష్ కురుమ, ముత్యం గారి లత కురుమ, గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, కొల్లు లక్ష్మి కురుమలను ఎన్నుకున్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులు.

*-నాంపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

# నిరంతరం జర్నలిస్టులకు అండగా ఉంటాము

- **శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**
- **జర్నలిస్టుల సమస్యల పై రాజీలేని పోరాటం**
- **ఏపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా మహాసభను ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి అధ్యక్షతన, డిసిసిబి చైర్మెన్ సత్యనారాయణ, తెలుగు యువత మెండ దాసునాయుడు అతిథిలుగా పాల్గొనగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో వుంటానని, లోకల్ సమస్యల పై స్పందిస్తానన్నారు. జర్నలిస్టుల మహాసభకు తనని ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదములని ఎమ్మెల్యే తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రాథమిక హక్కులైన అక్రిడిటేషన్లు సాధించుకునేందుకు, వైద్య సదుపాయాలు పొందే విషయంలో ఇళ్ళ స్థలాలు పొందేందుకు మన యూనియన్ నుండి ఒక ప్రణాళికా బద్దమైన అంశాలతో రాజీలేని పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేసారు. రాష్ట్ర విభజన తరువాత మన రాష్ట్రంలో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు సాధించడమే కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానితో అనేక మార్లు చర్చించడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండ, ప్రతి ఒక్క జర్నలిస్ట్ కు అండగా వుంటామని ఢిల్లిబాబు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి ప్రత్యేక మెమెంటో, ప్రసంసా పత్రాలు అతిథుల చేతుల మీదుగా అందజేసారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులను సన్మానించుకోవడం జరిగింది. ఏపిఎంఏఫ్ సభ్యులకు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఆర్ ఛారిటిబల్ ట్రస్ట్ అధినేత డా.సూర శ్రీనివాసరావు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాసరావు, శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, ఏపిఎంఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి లతా, ఏపిఎంఎఫ్ రాష్ట్ర బాధ్యులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, విశాఖపట్టణం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్, తిరుపతి జిల్లా నాయకులు శివమూర్తి పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా నాయకులు నాగభూషణరావు అప్పలనాయుడుడోలా అప్పన్న, తిత్తి ప్రవీణ్ కుమార్, మాధవరావు, టెంక శ్రీను తదితరులను ఈ సందర్భంగా ఏపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి ప్రసంశించారు.

NIGHA TV | కలం నిఘా తెలుగు దినపత్రిక
నిఘా టివి ఛానల్
కలం నిఘా దినపత్రిక
కలం నిఘా వెబ్ సైట్
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న కలం నిఘా తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను,
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిహెచ్ఎంసిహైదరాబాద్ పరిదిలోని అన్ని డివిజన్‌లకు విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
7386458408





నాగోలు జై పురి కాలనీలో ఆదివారం సాయంత్రం అంబర్ పేట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1976 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేసుకొని తమ కష్టసుఖాలను, ఆరోగ్యస్థితి గతులకు గురించి చర్చించుకోవడం అభినందనీయం. ఈ సందర్భంగా అబ్బగోని గోవర్ధన్ జన్మదిన వేడుకలను విద్యార్థి మిత్రుడు ఘనంగా నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు డాక్టర్ బలరామ్, ఏ. గోవర్ధన్, కే రామచందర్, కదారి బాలేశం, సంజీవరెడ్డి, రామకృష్ణ ప్రసాద్, రమేష్ కుమార్, ఏ భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

– నాగోలు, ఏప్రిల్ 27 ఁనిఘా న్యూస్):

## కెసిఆర్ ది అవకాశవాదం



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఎల్కతుర్తి సభలో కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని మంత్రులు పొన్నం, జూపల్లి, పొంగులేటి ఫైరయ్యారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను విస్మరించారని మండిపడ్డారు. కెసిఆర్ పదేళ్లలో దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా,డబుల్ బెడ్రూం ఇళ్లు ఎంత మందికి ఇచ్చారు రూ.లక్ష రుణమాఫీ ఎందుకు పూర్తి చేయలేదు పదేళ్లు ప్రైవేటు వ్యక్తి చేతిలో ఉన్న గచ్చిబౌలి భూములను ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు.

## కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో...
## ది రోబోటిక్ ఎడ్జ్-25



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కేర్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ ఆధ్వర్యంలో 'ది రోబోటిక్ ఎడ్జ్-2025' పేరుతో ఒక ప్రత్యేక క్లినికల్ కాన్ఫరెన్స్ ను ఆదివారం హైదరాబాద్ మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రముఖులు, టెక్నాలజీ పరిశ్రమ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, గౌరవ అతిథులు, ప్రముఖ నటి ప్రియాంక జవాల్కర్, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి లతో కలిసి ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రోబోటిక్ శస్త్రచికిత్స పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. నిపుణులు వివిధ విభాగాల్లో రోబోటిక్స్ ఉపయోగాన్ని వివరించారు. కృత్రిమ మేధస్సు(ఎఐ) వల్ల ఆరోగ్య రంగంలో వచ్చే మార్పులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ కార్డియాలజిస్ట్, ఎండీ ఆస్టర్ రమేష్ హాస్పిటల్, ఏపీ గ్రూప్ సిఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ సిఐఓ వినోద్ రామన్, కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, జోనల్ సీఓఓ బిజు నాయర్, జోనల్ ఎవిపి, మెడికల్ హెడ్ డాక్టర్ అజిత్ సింగ్ పాల్గొన్నారు.

## విశాఖ మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు

### నేడు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం



**విశాఖపట్నం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** టిడిపి అధిష్టానం నుండి జీవీఎంసీ మేయర్ అభ్యర్థిని ప్రకటించింది. పీలా శ్రీనివాసరావు మేయర్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ యన కు సీనియర్ నేత గండి బాబ్జి బీఫామ్ అందజేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మేయర్ ను ఎన్నుకోనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవీఎంసీ పై ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే

## మల్లారంలో పిడుగు పాటు



**మధిర, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర మండలం మల్లారం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన గాలి మొదలై రైతు వేదిక సమీపంలో పిడుగు పడింది. అయితే పిడుగు పడిన ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదు. పిడుగు పడిన శబ్దానికి స్థానికులు భయంతో ఇళ్లల్లోకి ఇళ్లల్లోకి పరుగులు తీశారు.

## ట్రంప్ నిర్ణయాలు అంగీకరిస్తే..
# దేశానికి మరణశాసనమే

- ప్రజా అవసరాలను విస్మరించి పెత్తనం కోసం ఒప్పందాలు వద్దు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**తిరుపతి, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** అమెరికా ఆర్థిక పరిపుష్టికోసం, ప్రపంచ దేశాలపై పెత్తనం కోసం ట్రంప్ చేస్తున్న నిర్ణయాలను అంగీకరిస్తే భారత దేశానికి మరణశాసనం రాసుకునట్లేనని, ఏ దేశ ప్రభుత్వాలు అయినా ఆ దేశ ప్రజల అవసరాల కోసం ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకంంటారే తప్ప, ఆ దేశంపై పెత్తనం ఇచ్చేందుకు కాదు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీంవాసరావు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను పురస్కరించుకొని సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రంప్ దూకుడు బారత్‌పై ప్రభావం అనే అంశంపై సదస్సు యశోద నగర్‌లోని వేమన జ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దేశంలో మరింత ధనవంతులకు మేలు చేకూరేందుకు రకరకరకాల నిర్ణయాలు తీసుకున్నాడని అన్నారు. ద్వైపాక్షిక ఒప్పందం పేరుతో ఇరుదేశాలకు సంబంధించి సుంకాల్లో ఎగుమతులు, దిగుమతులు 10శాతం ఉంటుందని చెబుతున్న, పదిశాతం డాలర్‌కు పది శాతం రూపాయికి చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు మళ్లి మొదలయ్యాయని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో అమెరికా సుంకాల ఒప్పందం మరింత ప్రమాదకరం అన్నారు. వాస్తవానికి ఎగుమతులు, దిగుమతులు విషయంలో రష్యా భారతదేశానికి తక్కువ ధరకే సుఖాయి యుద్ధ విమానాలను సరఫరా చేస్తామంటున్నా వాటిని కొనుగోలు చేయకూడదని అమెరికా బారత్‌ను అమెరికా ఆదేశించాడాన్ని ఖండించారు. ఇరాన్, రష్యా నుంచి తక్కువ ధరకే పెట్రోల్ ,డీజల్, గ్యాస్ సరఫరా చేస్తామంటే దాన్ని కాదని అధిక ధరలకు అమెరికా వద్ద కొనుగోలు చేయడం శోచనీయమన్నారు. ఈ విధానం వల్ల అదే రూపాయి వారు వినీయోగించాలంటే తప్పఁసరి పరిస్థితుల్లో బారత్ ఉత్పత్తులనే కొనాల్సి ఉంటుందని, డాలర్ చెల్లింపుల్కెతే ఉత్పత్తులు వారికి నచ్చిన చోట కొనుగోలు చేయవచ్చునని, రష్యా హామీ భారతదేశానికి రెండు వైపుల మేలు చేస్తుందన్నారు. రష్యా అందిస్తున్న సహకారాన్ని వద్దనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలపై పెత్తనం కోసమే ట్రంప్ సుంకాలు పెంచారని, దీనికి చ్కెనా దీటుగా స్పందిస్తే మధ్యమార్గం కోసం అన్వేషిస్తున్నారని,కానీ బారత్ ట్రంప్ సవాసానికి ఉవ్విళ్లూరుతుందన్నారు. దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ట్రంప్ కు మోడి తాకట్టు పెట్టడాన్ని విమర్శించారు. పహాల్గామ్ ఘటనలు ప్రతి ఒకరు ఖండించాలన్నారు.

భారత ప్రయోజనాలు కాపాడేందుకు అమెరికా విధానాన్ని వ్యతిరేకించి దేశ స్వతంత్ర వైఖరి అనుసరించాలన్నారు. దీనికోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపుఁచ్చారు. రాఘవశర్మ మాట్లాడుతూ ట్రంప్ టారీప్ చదరంగం పోటీలా ఉందని ఎద్దేవా చేశారు. పెట్టుబడిదారులు మధ్య పోటీలు ప్రస్తుతం వికృత రూపం చాల్చాయన్నారు. ఏ దేశం సుంకాలు విధించినా దాని బారం సామాన్యులపైనే పడుతుందన్నారుఇలాంటి సుంకాల భారాలు 90 సంవత్సరాల క్రితం అమెరికానే ప్రారంభించిందని ఇప్పుడు అది బాగా ముదిరిపోయిందన్నారు. అమెరికాను ధీటుగా ఎదుర్కొనేందుకు గతంలో సోవియట్ యూఁయన్ ఉండేదని,అది పడిపోయిన తర్వాత దానికి దీటుగా చ్కెనా తయారైందన్నారు. భారత్ కంటే రెండు సంవత్సరాల తర్వాత స్వాతంత్ర్యం సాదించిన చ్కెనా, ఇప్పుడు బలమైన ఆర్థిక వనరులు ఉన్న దేశంగా ఎదిగిందన్నారు. చ్కెనాలో పారిశ్రామిక రంగాన్ని ఆ దేశ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, కానీ మన దేశంలో పారిశ్రామిక వర్గాల్లే ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయని,ఈ విధానం మారాలన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చేయాలనే తీరును ప్రతి ఒకరు ఖండించాలన్నారు. సిపిఎం కార్యకర్తలు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూనే దేశ ఔన్నత్యం కోసం కాపాడేందుకు ప్రజలను చ్కెతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళీ మాట్లాడుతూ ట్రంప్ తీరు పిచ్చొడి చేతిలో రాయిలా ఉందన్నారు. అమెరికాలోనే బడా బాబులకు మేలు చేసేందుకే ప్రపంచంలో 90 దేశాలపై సుంకాలను ట్రంప్ పెంచాడన్నారు. పహాల్గామ్ ఘటనను ఖండించాలన్నారు. బారతీయులను అమెరికా అత్యంత ఘోరంగా అవమానించి సంకెళ్లతో తీసుకొస్తే కనీసం బిజెపి ఖండించలేదని అన్నారు. పైగా బిజెపి మంత్రి పార్లమెంట్ సాక్షిగా అది అమెరికా విదానం అని సమర్ధించడం శోచనీయమన్నారు. బర్డులో ఉచిత శస్త్రచికిత్సలు జరగం లేదని, స్విమ్స్ అభివృద్ధికి టిటిడి 100 కోట్లు ఇస్తుంటే దాన్ని అడ్డుకోవడం, స్విమ్స్‌లో ముస్లిం, క్రిస్టయన్ ఉద్యోగులు ఉండరాదని చెప్పడం శోచనీయమన్నారు.తిరుపతి పారిశుధ్యానికి తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులు ఇస్తానంటే బిజెపి అడ్డుకుంటుందని, బిజెపి చేష్టలను టిడిపి సమర్ధిస్తుంటే, వారి మాటలను జనసేన నెత్తికెత్తుకంటోందన్నారు. గోవుల గొడవతో రాద్ధాంతం చేస్తున్నారని, పలమనేరు వద్ద 900ఎకరాల భూములో గోశాల ఉంటే గోవులను ఎందుకు అక్కడికి తరలించి రక్షించలేకపోతున్నారని ప్రశ్నించారు. లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ మే20 తేదీ నిర్వహించేదేశ వ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపిచ్చారు. అనంతరం ఇటీవల మదురైలో జరిగిన సిపిఎం జాతీయ మహాసభలకు తిరుపతి నుంచి వెళ్లి, పలువురికి పోరాట స్ఫూర్తి నింపిన చల్లా వెంకయ్య, కుప్పి స్వాములను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీంవాసులు చేతులు మీదగా సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, జనార్ధన్, ఐద్వా కార్యదర్శి సాయిలక్ష్మీ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం, నగరకార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నక్ష పైలెట్ ప్రాజెక్టుతో భూ తగాదాలకు చెక్

- జండా ఊపి డ్రోన్ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే
- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** నక్ష ఫైలెట్ ప్రాజెక్ట్ కింద తిరుపతిలో డ్రోన్ సర్వేను ఆదివారం వినాయకసాగర్‌లో జెండా ఊపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. డ్రోన్ సర్వే తీరును అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. డిజిటల్ ఇండియా ల్యాండ్స్ రికార్డ్ మానిటరింగ్ ప్రొగ్రాం క్రింద కేంద్ర ప్రభుత్వం నక్ష ప్రాజెక్ట్ కింద తిరుపతిని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది ప్రాంతాలు నక్ష ప్రాజెక్ట్ కు ఎంపికైనట్లు ఆయన చెప్పుకొచ్చారు. నక్ష ప్రాజెక్ట్ కింద జరగనున్న డ్రోన్ సర్వేతో ఆక్రమణలకు చెక్ పడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీంతో నగరంలోని చెరువులు, గుంటలు, కాలువల ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని ఆయన చెప్పారు. దీంతో నీటి నిల్వలు పెరగడమే కాకుండా కాలుష్య నియంత్రణకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ళలో రీసర్వే పేరుతో భూతగాదాలు పెరిగిపోయాయన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత నక్ష ప్రాజెక్ట్ తో సాధ్యమౌతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రోన్ సర్వే విజయ వంతానికి రెవెన్యూ, ఫ్లానింగ్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ కమిషనర్ అమరయ్య, ఏసిపి బాలాజీ, జనసేన నాయకులు, వీరమహిళలు తదితరలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో దళిత కుటుంబం బహిష్కరణ

### జనసేన అధినేత పవన్ స్పందించి సాయం అందించాలి




**పలమనేరు, ఏప్రిల్ 26(నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళిత కుటుంబం సాంఘిక బహిష్కరణకు గుర్తైన విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, మణి, సరస్వతి డిమాండ్ చేశారు. అందులో భాగంగా శనివారం పలమనేర్ పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయము నందు గుఁరం సుబ్రమణ్యం అధ్యక్షతన దళితుల గ్రామ బహిష్కరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిఠాపురం మండలం, మల్లం గ్రామానికి చెందిన దళిత పల్లపు సురేష్ అదే గ్రామం కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి ఇంటిలో ఎలక్ట్రికల్ పని నిమిత్తం వెళ్లి విద్యుత్ ఘాతానికి మరణించారని తెలిపారు. ఆ సంఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామంలోని దళితులు ఆందోళన చేశారని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు గ్రామంలో పంచాయతీ నిర్వహించి సమస్యను సద్దుమణిగించిన అగ్ర కులస్తులు చూసి జీర్ణించుకోలేక దళిత కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణకు గురి చేయడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. అందులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఇలాంటి దురాచారం జరిగినప్పటికీ ఆయన ఎందుకు స్పందించలేని నిలదీశారు. ఎన్నికలకు మునుపు రాష్ట్రంలో దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలో పెట్రేగిపోతున్న అగ్రకుల పెత్తందారులను అదుపు చేయడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ కు దళితులపైన మమకారం ఉంటే వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళితులను గ్రామ బహిష్కరించిన అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన శిక్ష పడే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద,గంగిరెడ్డి, శ్రీనివాసులు, సురేష్, నరేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విన్నర్‌గా ఎన్ఎస్ఆర్ మురళీకృష్ణ




**తిరుపతి, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** సిమ్స్ ఉద్యోగుల సంఘం, సిమ్స్ అలీడ్ హెల్త్ పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో తుమ్మలగుంట న్యూ స్లిమ్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో విన్నర్స్ గా ఎన్ఎస్ఆర్ మురళీకృష్ణ, ప్రకాష్ నిలిచారు. హెూరాహెూరీగా జరిగిన బ్యాట్మెంటన్ పోటీలలో రన్నర్స్ గా మురళీ, సురేష్ లు నిలచారు. ఈ పోటీలలో రమేష్,శ్రీకాంత్‌లు మూడవ స్థానంలో గెలుపొందారు. మొట్టమొదటిసారిగా స్విమ్స్ ఉద్యోగుల సంఘం, స్విమ్స్ అల్లైడ్ హెల్త్ పూర్వపు విద్యార్థుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ టోర్నమెంటు జరిగింది. క్రీడలను అలవర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని డిప్యూటీ డైరెక్టర్ సతీష్, సీఎంఆర్ఓ కే.వివేకానంద్ లు తెలిపారు. ఉద్యోగులలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పడానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని వారు చెప్పారు. ఈ టోర్నమెంట్ నిర్వహణలో సిమ్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు సురేష్, రామమూర్తి, ఉపాధ్యక్షులు శివ, కోశాధికారి గోవర్ధన్, పాల్గొన్నారు. సిమ్స్ ఉద్యోగుల క్రీడలను ఫిజికల్ డైరెక్టర్ మధుబాబు పర్యవేక్షించారు.

## నేటి నుండి మే 3 వరకు...
## ఓకేషన్ బైబుల్ తరగతులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ కిష్టమ్మ గుట్ట వద్ద ఉన్న నూతన యేరు షలేము ప్రార్ధనా మందిరంలో చిన్నారుల కోసం నేటి నుండి మే 3 వరకు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు,ఓకేషన్ బైబుల్ స్కూల్ నిర్వహించడం జరుగుతుందని ఫాస్టర్ జాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏట వేసవి కాలంలో సుమారు 3,నుండి 4 వందల మంది చిన్నారుల కోసం ఓకేషన్ బైబుల్ స్కూల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని చెపట్టడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం చిన్నారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com